# గెలుపు బాటలో ఇంగ్లండ్



07

మానేరు **జనత**®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

4.08.2025 సోమవారం Monday | సంపుటి (Volume): 10 సంచిక (Issue): 108 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



# కాళేశ్వరంపై.. మంత్రి మండలి

## ఏకైక ఎజెండాతో భేటీ కానున్న కేబినెట్

- జస్టిస్ ఘోష్ నివేదికపై చర్చించేందుకు నేడు మంత్రిమండలి ప్రత్యేక భేటీ
- సీఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో సమావేశం.. సుదీర్ఘంగా చర్చ
- నివేదికలో ప్రస్తావించిన లోపాలు, ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ?
- మంత్రి మండలి భేటీ అనంతరం నిర్ణయం ప్రకటించనున్న సీఎం రేవంత్
- సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలో విచారణకు మొగ్గు? సీఐడీ లేదా ఏసీబీకి బాధ్యతలు..
- ఘోష్ నివేదికపై ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీతో మంత్రి ఉత్తమ్ భేటీ

**జనతా న్యూస్, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పినాకినీ చంద్రఘోష్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ మంత్రి మండలి చర్చించనుంది. సోమవారం మధ్యాహ్నం జరిగే ఈ సమావేశంలో ఘోష్ ఇచ్చిన నివేదికపై ప్రభుత్వం నియమించిన త్రి సభ్య అధ్యయన కమిటీ అందజేసిన నివేదిక ప్రతులను సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి మంత్రివర్గ సహచరులకు అందజేయనున్నారు. ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికలో ప్రస్తావించిన అంశాలను తొలుత మంత్రి

మిగతా 2 లో

### కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నీ లోపాలే!

**నేటి మంత్రివర్గంలో కమిషన్ రిపోర్టుపై చర్చిస్తాం**

- తెలంగాణ కోసం ఎవరితోనైనా పోరాడతాం
- బనకచర్ల ప్రాజెక్టుకు శత శాతం వ్యతిరేకమే
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

03



### రేవంత్‌రెడ్డితో మెగాస్టార్

అరగంటకు పైగా సమాలోచనలు

.. వివరాలు 2లో



### రాష్ట్రపతితో ప్రధాని మోడీ భేటీ

**పార్లమెంట్లో ప్రతిష్టంభన నేపథ్యంలో సమావేశం**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారమిక్కడ రాష్ట్రపతి భవన్లో భేటీ అయ్యారు. ఇదే విషయాన్ని ఎక్స్లో చేసిన ఒక పోస్ట్లో రాష్ట్రపతి భవన్ నిర్ధారించింది.

# సర్కారు నిర్ణయాలపై సమాలోచనలు

## ఘోష్ కమిషన్ నివేదికపై కేసీఆర్..

- ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ముఖ్య నేతలతో అత్యవసర భేటీ
- హాజరైన మాజీ మంత్రులు కెటీఆర్, హరీష్, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్, సంజయ్, ఇతర నేతలు
- తాజాగా ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక అంశాలపై చర్చ
- అన్ని అనుమతులు తీసుకునే ప్రాజెక్టులు నిర్మించామని స్పష్టం చేసిన కేసీఆర్
- ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ మిష్న చారానికి కళ్లెం వేయాలని అధినేత సూచన
- కమిషన్ అడిగిన అన్ని వివరాలు అందజేశామని హరీష్‌రావు స్పష్టీకరణ
- స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహంపై కూడా సమాలోచనలు జరిపిన కేసీఆర్
- కాళేశ్వరంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని దిశానిర్దేశం



గత ప్రభుత్వంలో భాగస్వాములై న వారందరినీ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కాళేశ్వరం అక్రమాల్లో దోషులుగా తేల్చిందని వార్తలు జోరందుకున్న క్రమంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అప్రమత్తమ య్యారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రిమండలిలో చర్చిం చేందుకు సిద్ధమైన వేళ.. పార్టీ పరంగా పోరాటానికి వ్యూహాన్ని ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యారు.

# కాంగ్రెస్ లీడర్ల గారడీ విద్యలు

## మోసగాళ్ల పార్టీని తరిమికొడదాం



- కర్రకాల్చి వాతపెట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలి
- రేవంత్‌రెడ్డికి పరిపాలించే సమర్థత లేదు
- సొంత పార్టీలోని వర్గ విభేదాలతో తల్లడిల్లుతున్నారు...
- నకిలీ గాంధీలు వస్తారు జాగ్రత...
- మళ్లీ హామీలిచ్చి మాయం అవుతారు
- జూబ్లీహిల్స్ నియోజకవర్గం నేతల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03

# ఇంటి ఆడబిడ్డనని చూడకుండా.. నీచంగా వ్యాఖ్యలు

## నాపై అనుచిత వ్యాఖ్యల వెనక పెద్ద నాయకుడు!

### ఇంకో లిల్లీపుట్ నాయకుడు నా గురించి 'ఆమె ఎవరు' అంటూ మాట్లాడుతున్నారు



- తాత్కాలికంగా శునకానందం పొందొచ్చు
- అన్నీ వారికే తిరిగికొట్టే సమయం వస్తుంది
- నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్‌ను నాశనం చేసిన లిల్లీపుట్‌ను ప్రోత్సహిస్తున్నదెవరో ఆలోచించాలి
- మరోసారి ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు!
- నేరుగా పేర్లు ప్రస్తావించకుండా కేటీఆర్, జగదీశ్‌రెడ్డిలపై తీవ్ర విమర్శలు?
- మీడియా సమావేశంలో ఆవేదన
- నేటి నుంచి 72గంటల నిరాహారదీక్ష చేస్తా: కవిత



### ఒక్క చుక్క నీటినీ వదులుకోబోం..!

- రాజకీయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం
- ఏపీ కుట్రలు, కుతంత్రాలను అడ్డుకుని తీరుతాం
- బనకచర్ల పాపం ముమ్మాటికీ బీఆర్ఎస్‌దే
- పదేళ్ల బీఆర్ఎస్ తప్పులను సరిదిద్దుతున్నాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

.. వివరాలు 2లో

### నేత కార్మికులు తెలంగాణ ఆస్తి



- చేనేత హబ్‌గా తెలంగాణ
- ప్రపంచ స్థాయిలో గుర్తింపు
- వ్యవసాయరంగం తర్వాత అత్యధిక ఉపాధి చేనేత రంగంలోనే
- జాతీయ చేనేత దినోత్సవ వారోత్సవాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

04

### ఆమె గురించి మాట్లాడటం వృథా

- కేసీఆర్ బద్ధ శత్రువుల మాటలే ఆమె మాట్లాడుతున్నారు
- ఎమ్మెల్సీ కవితపై జగదీశ్‌రెడ్డి విసుర్లు



తనను ఉద్దేశించి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. తన ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి ఆమెకు ఉన్న జ్ఞానానికి జోహార్లు అంటూ ఎద్దేవా చేశారు.

### తెలంగాణ కుల సర్వే చూసి ముఖం చాటేసిన మోదీ



- బీసీ రిజర్వేషన్లకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మోకాలడ్డు
- దోచిన సొమ్ము పంచుకునేందుకే కేటీఆర్, కవిత పంచాయితీ
- కాంగ్రెస్‌లో విభేదాలు బీఆర్ఎస్ మీడియా సృష్టే
- ముఖ్యమంత్రి రేవంత్‌ది, నాది అన్నదమ్ముల అనుబంధం
- జనహిత పాదయాత్రలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్

04

# సర్కారు నిర్ణయాలపై సమాలోచనలు

**ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ముఖ్య నేతలతో అత్యవసర భేటీ**

**హాజరైన మాజీ మంత్రులు కెటీఆర్, హరీష్, జగదిశరెడ్డి, ఇతర నేతలు**

**తాజాగా ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక అంశాలపై చర్చ**

**అన్ని అనుమతులు తీసుకునే ప్రాజెక్టులు నిర్మించామని స్పష్టం చేసిన కేసీఆర్**

**ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ మిష్ప చారానికి కళ్లెం వేయాలని అధినేత సూచన**

**కమిషన్ అడిగిన అన్ని వివరాలు అందజేశామని హరీష్‌రావు స్పష్టీకరణ**

**స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహంపై కూడా సమాలోచనలు జరిపిన కేసీఆర్**

**కాళేశ్వరంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని దిశానిర్దేశం**



**హైదరాబాద్ :** గత ప్రభుత్వంలో భాగస్వాములై న వారందరినీ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కాళేశ్వరం అక్రమాల్లో దోషులుగా తేల్చిం దని వార్తలు జోరందుకున్న క్రమంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అప్రమత్తమ య్యారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రిమండలిలో చర్చిం చేందుకు సిద్ధమైన వేళ.. పార్టీ పరంగా పోరాటానికి వ్యూహాన్ని ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఒకవేళ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమిస్తే, ఏం చేయాలన్న కోణంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలతో కేసీఆర్ ఆదివారం ఎర్రవల్లిలోని వ్యవసాయక్షేత్రంలో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. సీనియర్ నేతలు, మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు, వేముల ప్రశాంత్రెడ్డి, జగదీశ్ రెడ్డితోపాటు.. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఇతర ముఖ్యనేతలతో సుదీర్ఘంగా భేటీ నిర్వహించిన కేసీఆర్.. అన్ని అనుమతులు తీసుకుని కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని, ఎక్కడా ఎటువంటి తప్పులు చేయలేదని, ఇదే విషయాన్ని ఆధారాలతో సహా జస్టిస్ ఘోష్కు నివేదించామని చెప్పినట్టు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకు మంత్రి మండలి అనుమతి లేదని ప్రభుత్వం ఆరోపించడం ఎంతమాత్రం తగదని ఆయన అన్నట్టు పార్టీ నేతలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్ష కోట్ల రూపాయలు వృథా అయ్యాయని, ఒక ఎకరానికి కూడా నీరందలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నవి చౌకబారు ఆరోప ణలని కేసీఆర్ తీవ్రస్థాయిలో మండిపడినట్టు సమాచారం. కాళేవ్వరం వల్లే తెలంగాణ మాగాణిగా మారిందని, ఇవాళ దేశంలో తెలంగాణ ధాన్యం ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిదంటే అందుకు కారణం బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలని ఆయన అన్నట్టు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతుందని, అయినా ఒక్క ప్రాజెక్టుకు తట్టెడు మట్టి పోయలేదని, పదేళ్ల తమ పరిపాలనలో నిర్మించిన ప్రాజెక్టులకు మరమ్మతులు కూడా చేయలేని గందరగోళ పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన ధ్వజమెత్తినట్టు తెలుస్తోంది. కాళేశ్వరం నివేదికకు సంబంధించి జస్టిస్ ఘోషకు పూర్తి సమాచారం ఇచ్చామని, ఆయన కూడా తమ వాదనతో ఏకీభవించారని అన్నట్టు తెలుస్తోంది. కావాలని రాద్ధాంతం చేసి రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కేసీఆర్ అన్నట్టు సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో బ్యారేజీల నిర్మాణానికి తాను హరీష్ రావు సొంత నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని కేసీఆర్ వ్యాఖ్యానించారు. బ్యారేజీల నిర్మాణానికి వ్యాప్కోస్తో సంప్రదింపులు జరపలేదన్న ప్రభుత్వ లీకులను కూడా ఆయన ఖండించినట్టు సమాచారం. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణ ప్రతిపాదనకు నిపుణుల కమిటీ తిరస్కరించిందన్న వాదన కూడా సరికాదని, ప్రత్యామ్నాయంగా వేమనపల్లి ప్రాంతంలో బ్యారేజీ నిర్మించాలని నిపుణుల కమిటీ ఎటువంటి ప్రతిపాదన చేయలేదని కేసీఆర్ అన్నట్టు సమాచారం. ఘోష్ కమిషన్ నివేదికకు భయపడాల్సిన అవసరం లేదని, న్యాయస్థానాల్లో ప్రభుత్వం చెప్పేవి నిలవవని, అంతిమంగా బీఆర్ఎస్ విజయం సాధించి తీరుతుందని కేసీఆర్ వ్యాఖ్యానించినట్టు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాలపై కూడా కేసీఆర్ తనను కలిసిన నేతలతో చర్చించినట్టు సమాచారం. తన కుమార్తె ఎమ్మెల్సీ కవిత మాజీ మంత్రి జగదీష్రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు అందుకు స్పందించి కవితపై జగదీష్ రెడ్డి ఇచ్చిన వివరణ కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్టు చెబుతున్నారు.

# తెలంగాణ కుల సర్వే చూసి ముఖం చాటేసిన మోదీ

## జనహిత పాదయాత్రలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్

**నిజామాబాద్ :** రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో చేపట్టిన కుల సర్వేను చూసి ప్రధాని మోదీ ముఖం చాటేశారని, అమిత్ షా ఇంట్లో దాక్కున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనహిత పాదయాత్రలో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో, అంతకముందు నిజామాబాద్ జిల్లా అర్గుల్‌లో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును ఆమోదించకుండా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మోకాలడ్డుతున్నారని ఆరోపించారు. శకుని పాత్ర పోషిస్తూ రాష్ట్రాభివృద్ధికి అడ్డం పడుతున్నారని విమర్శించారు. దేవుని పేరు చెప్పి ఓట్లను అడుక్కొని బీజేపీ ప్రజలను మభ్యపెడుతుందని దుయ్యబట్టారు. శ్రీరామునికి బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. పదేళ్ల పాటు దోచుకున్న రాష్ట్ర సంపదను పంచుకునే విషయంలోనే కేటీఆర్, కవిత పంచాయితీ తెరపైకి వచ్చిందని మహేషగౌడ్ అన్నారు. ఆ గొడవ తీర్చలేకే కేసీఆర్ ఫాంహౌసకు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పనైపోయిందని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 100 సీట్లు గెలిచి సోనియాగాంధీకి కానుక ఇస్తామని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు రూ.లక్ష70వేల కోట్ల విదేశీ పెట్టుబడులు తెచ్చారని, ఆంగ్లం బాగా మాట్లాడగలిగే కేటీఆర్ పదేళ్లలో తెచ్చింది రూ.20 వేల కోట్లేనని ఎద్దేవా చేశారు. ఇక, అర్గుల్‌లో జరిగిన సమావేశంలో మహేషకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, జగదీశ్వర్ రెడ్డి బనకచర్ల విషయంలో అసత్యాలు చెబుతున్నారని ఆరోపించారు. సీఎంగా ఉన్నప్పుడు ఏపీకి వెళ్లి రాయలసీమను రతనాలసీమగా మారుస్తానన్నది కేసీఆర్ కాదా ? అని ప్రశ్నించారు. గోదావరి నీళ్లను కృష్ణానదిలో కలుపుతూ బనకచర్ల వరకు సొరంగం పెట్టి నీళ్లను తోడుకునేందుకు ఇచ్చిన జీవోలను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీలో ఫిర్యాదు చేసి ఆపించారని తెలిపారు. ఇక, సీఎం రేవంత్‌కు తనకు విభేదాలు ఉన్నాయనేది బీఆర్ఎస్ మీడియా చేస్తోన్న దుష్ప్రచారమేనని మహేషకుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సీఎంతో తనది అన్నదమ్ముల అనుబంధం అని విడదీయరాని బంధం అని అన్నారు. సీఎం, పార్టీ అధిష్ఠానం అనుమతితోనే జనహిత పాదయాత్ర చేస్తున్నట్టు వెల్లడించారు. గత పదేళ్లు పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకునే బాధ్యత నాయకులదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మంత్రి సీతక్క, మాజీ మంత్రులు సుదర్శన్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, షబ్బీర్‌అలీ, సంపత్‌కుమార్, బల్మూరి వెంకట్, సురేష్ షెట్కార్, లక్ష్మీకాంత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై.. మంత్రి మండలి

మొదటి పేజీ తరువాయి

ఉత్తమ్ కుమార్రెడ్డి మంత్రి మండలి సమావేశంలో వివరించనున్నట్టు తెలుస్తోంది. అనంతరం నివేదికపై చర్చించనున్న మంత్రి మండలి సభ్యులు అంతిమంగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నివేదికపై ఎటువంటి చర్యలు తీసుకోవాలన్న అంశంపై మంత్రుల అభిప్రాయాలను సేకరించనున్నట్టు విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో సీఎంగా ఉన్న కేసీఆర్. మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్ పాత్రపై ఘోష్ కమిషన్ తప్పుబట్టినట్టు సమాచారం. కేసీఆర్ చేసిన నిర్ణయాలను గుడ్డిగా ఆమోదం తెలిపినట్టు కమిషన్ నిగ్గుతేల్చినట్టు ప్రచారం జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములైన అందరి గురించి నివేదికలో ఘోష్ కమిషన్ ప్రస్తావించడంతో కేసీఆర్, హరీష్ రావు, ఈటల పాత్రతోపాటు బాధ్యులైన అందరిపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలని ఘోష్ కమిషన్ సూచించినట్టు సమాచారం. దీంతో ప్రభుత్వం ఘోష్ కమిటీ నివేదికపై తదుపరి చర్యలు తీసుకు నేందుకు స్వతంత్ర దర్యాప్తు సంస్థకు బాధ్యతలు కట్టబెట్టాలని భావిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్టు విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. విచారణను ఏసీబీకి ఇవ్వాలా?.. లేక సీఐడీకి కట్ట బెట్టాలా? అనే అంశంపై సోమవారం నాటి మంత్రిమండలి సమావేశం చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు విశ్వమ సనీయవర్గాలు చెబుతున్నాయి. కాగా, ప్రభుత్వం నియమించిన అధ్యయన కమిటీ సభ్యులు సాగునీటిపారుదలాశాఖ మంత్రి ఉత్తమ్ క మారెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఘోష్ కమిటీలో ఎ పొందుపరిచిన అంశాలపై వారు సిద్ధం చేసిన నివేదికను అందజేసినట్టు సమాచారం. ఘోష్ తన విచారణలో బయటపెట్టిన అంశాలను, ఎవరెవరి ప్రమేయం ఉంది?.. ఎవరిపై చర్యలు తీసుకోవాలన్న అంశంపై ఈ నివేదికలో ప్రస్తావించిన అంశాలను కమిటీ సభ్యులు మంత్రికి వివరించినట్టు సమాచారం. కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం మంత్రి ఉత్తమ్ త్రిసభ్య కమిటీ ఇచ్చిన ఆధ్యయన నివేధికను అందజేయనున్నారు. మంత్రి మండలి. సమావేశంలో కాళేశ్వరం నివేదికపై చర్చించాల్సిన అంశాల ను దీనిలో పొందుపరిచారు. మంత్రి మండలి సమావేశం కేవలం కాళేశ్వరం నివేదికపై చర్చించాలని, ఎజెండాలో ఈ ఒక్క అంశాన్నే చేర్చాలని, ఇతరత్రా అంశాలు చర్చిస్తే అసలు విషయం పక్కదారి పడుతున్న అభిప్రాయం వ్యక్తమైనట్లు చెబుతున్నారు. దీంతో మంత్రి మండలి సమావేశం సుదీర్ఘంగా సాగే అవకాశం కనిపిస్తోంది. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలపై జస్టిస్ లోకూర్ కమిటీ ఇచ్చిన కమిటీ నివేదికపై కూడా మంత్రి మండలి సమావేశంలో చర్చించాలని తొలుత భావించినప్పటికీ ఈ రెండు కమిటీల నివేదికలను ఒకేసారి చర్చించడానికి సమయం సరిపోదని, మరో వారం, పది రోజుల్లో మరోసారి సమావేశమై విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలపై ఇచ్చిన నివేది "పై చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి భావిస్తున్నట్టు తెలుస్తోంది. కాళేశ్వరం నివేదికను అసెంబ్లీ ముందుంచాలని నిర్ణయించిన ప్రభుత్వం నాలుగైదు రోజుల్లో శాసన" సభ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని, ఢిల్లీ నుంచి తిరిగి వచ్చాక వెంటనే సమావేశాలు జరిపేలా చూడాలని సీఎం రేవంత్రెడ్డి సంబంధిత అధికారులను కోరినట్టు సమాచారం. బీసీల రిజర్వేషన్ల అంశానికి సంబంధించి మూడు రోజులపాటు ఢిల్లీలోనే ఉండనున్న సీఎం రేవంత్, మంత్రులు తిరిగి ఈ నెల 7వ తేదీన లేదా 8వ తేదీన హైదరాబాద్ రానున్నారు. ఆ తర్వాతే శాసనసభ సమావేశాలు నిర్వహించాలని ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. రెండు లేదా మూడు రోజులపాటు ఈ సమావేశాలు ఉండేలా చూడాలని, అవసరమైతే సమావేశాలను మరో రోజుకు పొడిగించాలని కూడా భావిస్తున్నట్టు సమాచారం.

**కాళేశ్వరం నివేదికపై త్రిసభ్య కమిటీ సభ్యులతో సీఎస్ భేటీ**

జస్టిస్ ఘోష్ అందించిన నివేదికపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదివారం సచివాలయంలో ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. తెలంగాణ కేబినెట్కు అందించాల్సిన నివేదికపై సమావేశంలో చర్చించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధ్యక్షతన సోమవారం మంత్రిమండలి సమావేశం కానున్న నేపథ్యంలో సీఎస్ రామకృష్ణారావు కమిటీ అందించే నివేదికపై చర్చించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించిన సంగతి తెలిసిందే. అయి-ంతే.. 2023 అక్టోబరులో మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు కుంగిపోయాయి. ఆతర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో చోటుచేసుకున్న పరిణామాలపై రేవంత్రెడ్డి ప్రభుత్వం విశ్రాంత న్యాయమూర్తి ఘోష్ నేతృత్వంలో విచారణా కమిటీని నియమించింది. 15 నెలలపాటు విచారణ జరిపిన ఘోష్ కమిషన్ జులై 31వ తేదీన ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. దీనిపై అధ్యయనం చేసేందుకు సాగునీటి పారుదల శాఖ, జీఏడీ, న్యాయశాఖ కార్యదర్శులతో ముఖ్యమంత్రి రేవంత్ కమిటీని నియమించారు. మంత్రిమండలికి అందజేయాల్సిన కమిటీ నివేదికను సిద్ధం చేసి ఇవ్వాలని, ఈ త్రిసభ్య కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా సోమవారం మంత్రిమండలి భేటీలో ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోనున్నారు



## రేవంత్‌రెడ్డితో మెగాస్టార్

### అరగంటకు పైగా సమాలోచనలు

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మెగాస్టార్ చిరంజీవి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం సాయంత్రం సీఎం రేవంత్ ఇంటికి వెళ్లిన చిరంజీవి ఆయనతో సమావేశమై అరగంటకు పైగా గడిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ చిరంజీవికి పూల బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించారు. అనంతరం ఇరువురు చర్చించుకున్నారు. సినీ పరిశ్రమకు సంబంధించిన విషయాలపై ఇద్దరూ మాట్లాడుకున్నట్టు తెలుస్తోంది. అయితే సీఎం రేవంత్ను చిరంజీవి ఆకస్మాత్తుగా ఎందుకు కలిశారు అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. సీఎం రేవంతు, చిరంజీవితో మంచి సత్సంబంధాలు ఉన్న సంగతి తెలిసిందే.

# ఒక్క చుక్క నీటినీ వదులుకోబోం..!

**రాజకీయాల కంటే**

**రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం**

**ఏపీ ప్రభుత్వ కుట్రలు, కుతంత్రాలను**

**అడ్డుకుని తీరుతాం**

**బనకచర్ల పాపం ముమ్మాటికీ బీఆర్ఎస్**

**పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేం లేదు...**

**తప్పులను సరిదిద్దుతున్నాం**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



ఖమ్మం : తెలంగాణ రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన సాగునీటి వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోబోమని, తమకు రాజకీయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బనకచర్ల పాపం బీఆర్ఎస్సని, ఏపీ ప్రభు త్వం పన్నుతున్న కుట్రలు, కుతంత్రాలను అడ్డుకుని తీరుతామన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వ ర్యంలో రూ.10 కోట్లతో నిర్మించతలపెట్టిన 10వల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నా నా గేశ్వరరావుతో కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. గతంలో 5,91 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగి ఉన్న గోదాంలు రైతులకు అందుబాబులో ఉండేవని, తాము అధికారంలోకొచ్చిన ఏడాదిన్నర వ్యవధిలోనే కొత్తగా 10,75 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న గోదాంలను నిర్మించామన్నారు. అన్నదాతల సంక్షే మం, వ్యవసాయాభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధి తో కృషి చేస్తోందని పేర్కొన్నారు. అందుకే... దేశంలోనే వరిని అత్యధికంగా పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఉమ్మడి ఏపీలో సాగునీటి రంగంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, అందుకే, సబ్బండ వర్గాలు

కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చు కున్నాం... ఇప్పుడుకూడా మన రాష్ట్రంపై అవే కుట్రలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరూ అప్ర మత్తంగా ఉండి వాటిని సమర్ధ వంతంగా తిప్పికొట్టాలి... మన పొరుగు రాష్ట్రం ఏపే మన పంట పొలాలు ఎండి పోయేలా అక్రమ ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారంచుడు తోంది... సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించ డం వల్లేబనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడిందన్నారు. సాగు నీటి రంగ అభివృద్ధికి పదేళ్లలో బీఆర్ఎస్ చేసింది శూన్యమన్నారు. కృష్ణా, గోదావరిపై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులే మన పంట పొలా లకు నీళ్లందిస్తున్నాయి. వాళ్ల హయాంలో ఒక్కటంటే ఒక్కటి పనికొచ్చే ప్రాజెక్టును కట్టలేదు. రూ. లక్షకోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరాకు కూ డా నీళ్లంచడం లేదు. ఇప్పటికైనా బిఆర్ఎస్నాయకులు మాపై విమర్శలు చేయడం మాని, అసలు విషయాల ను తెలుసుకోవాలని సూచించారు. అప్పుడు పోలవరం కడుతుంటే చోద్యం చూశారు. బనకచర్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతుంటే పట్టించుకోలేదు. నీళ్లు సముద్రం పాలవుతున్నా పట్టనట్లుగా వ్యవహరించారు. పైగా... అప్పటి ఏపీ పాలకులకు రెడ్ కార్పెట్తో స్వాగతం పలికి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. విభజన చట్టంలో లేకపోయినా ఆర్డినెన్స్ ద్వారా 7 మండలాలను ఏపీలో కలుపుతుంటే స్పందించలేదని విమర్శించారు. తెలంగాణకు పట్టిన శాపం బీఆర్ఎస్... గత పదేళ్లలో జరిగిన తప్పులను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నాం.... ౠష్ణా గోదావరి నీటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీళ్లందించేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్తున్నాం... రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్క దిద్దుతూనే... సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రాజెకులను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మదిర మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళా వతి బాయి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అబ్దుల్ అలీమ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో డ్రగ్స్ మత్తు

**ఆరుగురు ఐటీ ఉద్యోగుల అరెస్టు**

**3 కార్లు, మద్యం బాటిళ్లు, డ్రగ్స్ స్వాధీనం**

**రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో ఘటన**

**మొయినాబాద్‌ల, ఆగస్టు3 :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని ఓ ఫాంహౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో డ్రగ్స్ తీసుకున్న ఆరుగురు ఐటీ ఉద్యోగులను అరెస్టు చేశారు. హైదరాబాద్‌కు చెందిన అభిజిత్ అనే ఐటీ ఉద్యోగి తన పుట్టినరోజు వేడుకల కోసం మేడిపల్లి రెవెన్యూలోని ఓ ఫాంహౌస్‌ను బుక్ చేసుకున్నాడు. శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ఈ పార్టీకి అతడి మిత్రులు హాజరయ్యారు. వీరంతా కలిసి మద్యం, డ్రగ్స్‌తో విందు చేసుకుంటున్నారని సమాచారం అందుకున్న పోలీసులు ఫాంహౌసపై దాడి చేశారు.

ఈ దాడుల్లో అభిజిత్‌తో పాటు పార్టీలో పాల్గొన్న సిమ్‌సన్, పార్థు, గోయల్, యశ్వంత్, సివోదేనీస్ అనే మరో ఐదుగురు ఐటీ ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు ఫాంహౌస్ యజమానిపైనా కేసు నమోదు చేసినట్లు చేవెళ్ల ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపారు. ఘటనా స్థలంలో 0.05 గ్రాముల ఎల్ఎసడీ, 2.21 గ్రాముల హషీష్, మద్యం బాటిళ్లు, మూడు కార్లు స్వాధీనం చేసుకున్నారు. మరో వ్యక్తి పారిపోయినట్లు సీఐ తెలిపారు.



# కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నీ లోపాలే!

**నేటి మంత్రివర్గంలో కమిషన్ రిపోర్టుపై చర్చిస్తాం**
**తెలంగాణ కోసం ఎవరితోనైనా పోరాడతాం**
**బనకచర్ల ప్రాజెక్టుకు శత శాతం వ్యతిరేకమే**
**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం**
**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**పత్తిపాక రిజర్వాయర్తో 2.4 లక్షల ఎకరాలకు సాగునీరు**
**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



**పెద్దపల్లి :** కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నీ లోపాలే అని, కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్టుపై సోమవారం జరుగునున్న మంత్రివర్గంలో చర్చిస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ-్కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మార్కెట్ కమిటీ యార్డులో నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. అలాగే అంతర్గాం మండలం గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకం పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మేడిగడ్డ, సుందిళ్ల అన్నారం ప్రాజెక్టుల పునాదులు బలహీనంగా ఉన్నట్లు నివేదికలు తెలుపుతున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినా మంథని నియోజకవర్గం. పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు అందించలేదని అన్నారు. తుమ్మడిహెట్టి ప్రాజెక్టు రూ.38 వేల కోట్లతో నిర్మించి ఉంటే, నేడు గోదావరి పరీవాహక ప్రాంతంలో కరవు ఉండేది కాదన్నారు. గత ప్రభుత్వం నిధులు దోపిడీ చేయడానికే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి బహిర్గతమవుతోందని చెప్పారు. మూడు బ్యారేజీల ఫౌండేషన్ బలహీనంగా ఉ ందని, అక్కడ నీరు నిల్వ చేస్తే పరిసరాల్లోని 44 గ్రామాలు, భద్రాచలం కొట్టు కుపోతాయని ఎన్ఐఎస్ఏ రిపోర్ట్ అందించిందన్నారు. మూడు బ్యారేజీల మరమ్మతులకు ప్రజా ప్రభుత్వం కృషి చేసున్నదని తెలిపారు. మూడు బ్యారేజీలు నిరుపయోగంగా ఉన్నా గత గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేశామని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని, ఇచ్చంపల్లివద్దకూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు. తెలంగాణ కోసం ఎవరితోనైనా పోరాటం చేస్తామని, ఏపీ ప్రభుత్వం గోదావరిపై నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్టును వంద శాతం కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్న దని చెప్పారు. తాము బనకచర్ల ప్రాజెక్టును సీడబ్ల్యూసీ సమావేశంలో గట్టిగా వ్యతిరేకించడంతోనే నిర్మాణం ఆగిపోయిందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి ఎవరితోనైనా పోరాడటానికి సిద్ధంగా ఉందన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై బిఆర్ఎస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మరన్నారు. జిల్లాలో పెద్దపల్లి, ధర్మపురి, చొప దండి, మంథని, రామగుండం నియోజకవర్గాలకు పత్తిపాక ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీరు సరఫరాకు ఎలాంటి ధోకా లేదన్నారు. బీఆర్ఎస్ హయంలో 2.81 కోట్ల రేషన్ కార్డులకు పదివేల 600 కోట్ల విలువైన దొడ్డు బియ్యాన్ని సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 3.17 కోట్ల కార్డులకు సన్న బియ్యాన్ని ఇస్తున్నా మని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక రేషన్ కారు కూడా ఇవ్వలేద న్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పులకు నెలకు వేలకోట్ల రూపాయలు వడ్డీలు చెల్లించడానికే సరిపోతుం దన్నారు. సిద్దిపేట- హుస్నాబాద్ల మధ్య ఆయిల్ రిఫైనరీ కంపెనీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మంత్రుల బృందం నూతనంగా నిర్మించ తలపెట్టిన ఐటిఐ భవనానికి శంకుస్థాపన చేశారు.

### పత్తిపాక రిజర్వాయర్లో 24 లక్షల ఎకరాలకు సాగునీరు: మంత్రి శ్రీధర్ బాబు

పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంతో 2.4 లక్షల ఎకరాలకు సాగు నీరు అం దుతుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. పత్తిపాక ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి కోటి పది లక్షల రూపాయలు మంజూరు చేసి సర్వేకు ఆదేశాలు జారీ చేశామ న్నారు. రామగుండం ప్రాంతంలో లో ప్రైవేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేస్తామని. ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సింగరేణి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తామని అన్నారు. రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు.

### 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం : మంత్రి పొన్నం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్ర భాకర్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కేలా 9వ షెడ్యూల్లో చేర్చి, చట్టబద్ధత కల్పించా లని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేంద్రం మెడలు వంచైనా సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహా దారు హరకర వేణుగోపాల్ రావు పాల్గొన్నారు.

# ఇంటి ఆడబిడ్డనని చూడకుండా.. నీచంగా వ్యాఖ్యలు

**నాపై అనుచిత వ్యాఖ్యల వెనక పెద్ద నాయకుడు!**
**తాత్కాలికంగా శునకానందం పొందొచ్చు**
**అన్నీ వారికే తిరిగికొట్టే సమయం వస్తుంది**
**ఇంకో లిల్లీపుట్ నాయకుడు నా గురించి**
**'ఆమె ఎవరు' అంటూ మాట్లాడుతున్నారు**
**నల్లగొండ జిల్లాలో బీఆర్ఎసను నాశనం చేసిన**
**ఆయన్ను ప్రోత్సహిస్తున్నదెవరో ఆలోచించాలి**
**మరోసారి ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు!**
**నేరుగా పేర్లు ప్రస్తావించకుండా కేటీఆర్,**
**జగదీశ్రెడ్డిలపై తీవ్ర విమర్శలు?**
**మీడియా సమావేశంలో ఆవేదన**
**నేటి నుంచి 72గంటల నిరాహారదీక్ష చేస్తా: కవిత**




**హైదరాబాద్, ఆగస్టు 3 :** బీఆర్ఎస్లోని పెద్ద నాయకుల తీరుపై కొన్ని నెలలుగా అసంతృప్తి వ్యక్తంచేస్తూ వస్తున్న ఆ పార్టీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నేరుగా పేర్లు ప్రస్తావించకుండా.. పరోక్షంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్రెడ్డిలను ఉద్దేశించి తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఓ పెద్ద నాయకుడు ఇంటి ఆడబిడ్డనని కూడా చూడకుండా తనపై నీచంగా, అనుచిత వ్యాఖ్యలు చేయిస్తున్నారని ఆరోపించారు. పెద్ద నాయకుడి అండతో సొంత పార్టీ నేతలే తనను ఇబ్బంది పెడుతున్నారని.. ఇవన్నీ ఆషామాషీగా చెప్పడం లేదని, ఆవేదనతో చెబుతున్నానని పేర్కొన్నారు. ఆ పెద్ద నాయకుడు తనపై చేస్తున్న కుట్రలు తిరిగి ఆయనకే తగులుతాయని వ్యాఖ్యానించారు. తన దగ్గర ఏం జరుగుతోందో తెలుసు కునేందుకు మనుషులను పెట్టారన్నారు. నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని నాశనం చేసిన ఓ లిల్లీపుట్ నాయకుడు తన గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడు తున్నారని మండిపడ్డారు. ఇటీవల జగదీశ్రెడ్డి ఓ చానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కవితను ఉద్దేశిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్పందిస్తూ కవిత ఆదివారం హైదరాబాద్లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలనం రేపుతున్నాయి. మీడియా సమావేశంలో కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె మాటల్లోనే.. "ఇగ ఏం జెప్పాలన్నా.. నా బాధ.. కొందరు నాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే.. ఒక ఆడబిడ్డగా భావించి యావత్ తెలంగాణ బాధపడింది. అనేకమంది ఎక్కడికక్కడ స్పందించారు. ఏమైందో ఏమోగానీ.. బీఆర్ఎస్ పార్టీలోని అన్నదమ్ములు మాత్రం స్పందించలేదు. దీని వెనుక బీఆర్ఎసకు చెందిన పెద్ద నాయకుడు ఒకరి హస్తం ఉ ంది. అందుకే పార్టీ నాయకులెవరూ స్పందించలేదని బలంగా నమ్ముతున్నాను. ఆ కుట్రలు చేసిన పెద్ద నాయకులు నా దగ్గర ఒక పది మందిని పెట్టి.. నా చుట్టూ జరిగే అంశాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ చావు తెలివితేటలు ప్రదర్శిస్తున్నారు. కానీ, బాగా పెద్దగా ఉన్న నాయకుడికి అర్థం కావాల్సింది ఏమంటే.. అక్కడేం జరుగుతుందో కూడా నాకు సమాచారం వస్తూనే ఉంటుంది. మీరు ఏ సమయంలో ఎవరిని కలిశారు. నామీద వ్యాఖ్యలు చేయడానికి ఎవరిని ప్రోత్సహించారు? మీరు ఎంత కిందకు దిగజారి ఒక ఆడబిడ్డ మీద అటువంటి వ్యాఖ్యలు చేయిస్తున్నారు.. అన్నీ నేను గమనిస్తూనే ఉన్నాను. ఇవాళ మీరు తాత్కాలికంగా శునకానందం పొందొచ్చు. కానీ దేవుడున్నాడు. కచ్చితంగా అది మీకు తిరిగికొట్టే సమయం వస్తుంది. ఇగ రెండోది.. ఒక లిల్లీపుట్ నాయకుడు. నల్గొండలో బీఆర్ఎస్ను నాశనం చేసిన ఆ లిల్లీపుట్ నాయకుడు.. ఆమెవరు, ఈమెవరు..? అని నా గురించి మాట్లాడు తున్నారంటే.. ఆయనకు ప్రోత్సాహం ఇస్తున్నదెవరో ప్రజలు ఆలోచించా లి. ఎన్నడూ ప్రజాఉద్యమాలు చేయలేదాయన.. కేసీఆరే లేకపోతే.. ఆయనెవరు? ఈ లిల్లీపుట్ నాయకుడు మాట్లాడగానే.. ఇంకో చిన్నపిల్లగాడు, నిన్నమొన్ననే మా పార్టీలోకి వచ్చినవాళు కూడా ఎలాపడితే అలా మాట్లాడు తున్నారు. చిన్న పిలగాడివి..చిన్నపిలగాడిలా ఉండుబాబూ.. (కవితపై వ్యాఖ్యలు చేసిన కార్తీక్రెడ్డిని ఉద్దేశిస్తూ..). పెద్దవాళ్ల విషయాల్లో తలదూర్చకు. నీ వెన కాల చాలా మంది ఉ న్నారని అనుకుంటున్నావేమో? వాళ్ల సంగతికూడా ప్రజల్లోకి వస్తది. సీఎం రమేశ్ ఎందుకు వ్యాఖ్యలుచేశారో నాకు తెలియదు. ఆయన వ్యాఖ్యల వెనుక నేను కేసీఆర్కు రాసిన లేఖ లీక్ అవడానికి సంబంధం ఉ ందనుకుంటున్నాను. నాకు ఎవరి సపోర్ట్ లేదు. మ్యాచ్ ఫిక్సింగ్ నాకు రాదు.. ఆ అలవాటు వాళ్లకేఉంది. ఆవేదనతో చెబుతున్నా.. రాజకీయం చేయొచ్చుగానీ.. నీచంగా ఒక ఇంటి ఆడబిడ్డమీద ఇటువంటి మాటలు మీరే అనిపించడం ఏమిటి?" అని కవిత నిలదీశారు.

### నిరాహార దీక్షకు ప్రభుత్వం అనుమతించాలి

బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సోమవారం నుంచి 72 గంటలపాటు నిరాహారదీక్ష కొనసాగిస్తానని కవిత తెలిపారు. కొంత సమయమే దీక్ష చేపట్టాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. కానీ బీసీల్లోని 112 కులాలకు సంబంధించిన సమస్యలు చెప్పుకోవాలంటే.. రోజుకు 40 కులాల ప్రతినిధులు మాట్లాడాల్సి ఉంటుందని, ఇందుకు మూడు రోజుల సమయం పడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆంక్షల్లేకుండా అనుమతించాలని కోరారు.

## ఆమె గురించి మాట్లాడటం వృధా

**ఎమ్మెల్సీ కవితపై జగదీశ్రెడ్డి విసుర్లు**



హైదరాబాద్, ఆగస్టు 3 : తనను ఉద్దేశించి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్రెడ్డి తీవ్రంగా స్పందించారు. తన ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి ఆమెకు ఉన్న జ్ఞానానికి జోహార్లు అంటూ ఎద్దేవా చేశారు. తాను పార్టీకి సైనికుడినని, ఈ మధ్యకాలంలో కేసీఆర్ను 50సార్లు కలిసినా బనకచర్ల, వ్యవసాయ సంబంధిత అంశాలపైనే చర్చించామన్నారు. కవిత ప్రస్తావన వచ్చినపుడు ఆమె గురించి మాట్లాడటం వృధా అని చెప్పానని పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ భవన్లో జగదీశ్రెడ్డి మీడియాతో మాట్లాడారు. "నల్గొండ జిల్లాలో 25 ఏళ్లలో జరిగిన ఉద్యమాలకు, గెలుపునకు నాదే బాధ్యత అయితే.. ప్రస్తుత ఓటమికి కూడా బాధ్యుడినే. కొందరు ఏదో చేస్తామని ఊహించుకుంటున్నారు. అది వారి భ్రమే. కేసీఆర్కు బద్ధశత్రువులుగా ఉన్నవాళ్లు, బీఆర్ఎసను ఖతం చేయాలని చూస్తున్నవాళ్లు అంటున్న మాటలనే ఆమె మాట్లాడుతున్నారు" అని విమర్శించారు. కవితపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి రాలేదని, వచ్చి ఉంటే స్పందించేవాడినని చెప్పారు. కేసీఆర్ లేకపోతే ఎవరూ లేమన్న దాంట్లో ఎలాంటి సందేహం లేదన్నారు. తాను చావుతప్పి కన్నులొట్టబోయినట్టు గెలిచానని.. కానీ కొంతమంది గెలవనేలేదు కదా అని పరోక్షంగా కవితను విమర్శించారు.



# కాంగ్రెస్ లీడర్ల గారడీ విద్యలు సాగవు

**జూబ్లీహిల్స్ నియోజకవర్గం నేతల సమావేశంలో**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్ :** ఉపఎన్నికల్లో ప్రజలంతా సంఘటి తమై కాంగ్రెసు నియోజకవర్గాల పొలిమేరల వరకు తరిమి వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిటీఆర్ పిలుపుని చ్చారు. నకిలీ గాంధీలు వచ్చినా, మోసాలతో రేవంత్ రెడ్డి గారడీ విద్యలు చేసినా ప్రజలు నమ్మవద్దని అన్నారు. దారిద్ర్య కాంగ్రెస్ను తరిమివేయకుంటే తెలంగాణ సంపదను కాంగ్రెస్ ముఖ్యనేత రాకహుల్ గాంధీకి నీళను ఏపీ సీఎం చంద్రబాబుకు ధారాదత్తం చేస్తారని. కేటీఆర్ అయ్యారు. ఇప్పటికే తన గురువు చంద్రబాబు ఆజ్ఞలతో రేవంత్ రెడ్డి తెలంగాణలో ఉద్యమ కాలం నాటి పరిస్థితులను తీసుకువస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఆత్మ అభిమానంతో స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటూ అభివృద్ధివైపుకు దూసుకువెళ్లాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తరిమివేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్ర జలను కడుపులో పెట్టుకుని ఉద్యమనేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడుకున్నారని గుర్తుచేశారు. 20 నెలల కాంగ్రెస్ అసమర్థ అవినీతి పాలనకు ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టాలన్నారు. తెలంగాణ ప్రజల బతుకు బాగుపడాలంటే నమ్మద్రోహం, అసత్య హామీలు ఇచ్చి అధికారం చెలాయిస్తున్న కాంగ్రెస్ ను ప్రజలు తిరస్కరించాలన్నారు. కాంగ్రెస్కు చుట్టంగా మారిన హైడ్రా భూతంతో హైదరాబాద్ లోని పేదల బతుకులు ఛిద్రం అవుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లను కాంగ్రెస్ కలిసి బీజేపీ తొలగించడాన్ని ప్రజలు గమనించాలన్నారు. పాలనా చేతకాని రేవంత్రెడ్డిని ప్రజలు తరిమే సమయం ఆసన్నమైందన్నారు. ఆదివారం తెలంగాణ భవన్లో జూబ్లీహిల్స్నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులతో కేటీఆర్ సమావేశమయ్యారు. మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరగనున్న ఉపఎన్నిక నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో తిరిగి బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలన్నారు. పార్టీ నాయకత్వం ఎవరిని అభ్యర్థిగా నియమించినా అందరూ కలిసి కట్టుగా అభ్యర్థి విజయం కోసం కృషిచేయాలని కేటీఆర్ చెప్పారు. మళ్లీ గారడీ విద్యలతో మోసం చేసేందుకు నకిలీ గాంధీలు, అసమర్థ కాంగ్రెస్ పాలకులు, దేశం నలుమూలల నుంచి కాంగ్రెస్ నాయకులు పర్యాటకులుగా వచ్చి ప్రజలను మోసం చేసే అవకాశాలున్నాయని హెచ్చరించారు. గత ఎన్నికల్లో ఇచ్చినహామీలు అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులను ఎక్కడి కక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్లో కాంగ్రెస్ ఒక్కసీటుకూడా గెలవదనే ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్లో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు కేసీఆర్ పాలనలో మెరగవడంతో అనేక ప్రాంతాలవారు భద్రతగా జీవిస్తూ ఉపాధి అవకాశాలను వినియోగించుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి పట్టంకట్టిన గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 50 వేల మంది కార్యకర్తల సభ్యత్వం ఉన్న నియోజకవర్గం జూబ్లీహిల్స్ నియోజకవర్గమని.. ఉప ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలువాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పేదల ఇళ్లు కూల్చుతుందని విచారం వ్యక్తం చేశారు.

# నేత కార్మికులు తెలంగాణ ఆస్తి

**జాతీయ చేనేత దినోత్సవ వారోత్సవాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం అంతర్జాతీయ చేనేత హబ్ గా రూపుదిద్దుకుం టోందని, ఇక్కడి నేతన్నలఉ త్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తిం పు ఉందని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి తెలిపారు. తెలం గాణలో ఉన్న 17వేలకు పైగా హ్యాండ్లూమ్స్, దాదాపు 48వేల మంది నేతన్నలు, అనుబంధ కార్మికులు రాష్ట్ర చేనేత రంగానికి గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. తెలం గాణ కళను అంతర్జాతీయం చేసిన చేనేత కార్మికులు రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఈ గుర్తింపును మరిం త ముందుకు తీసుకెళ్లేందుకు నేతన్నలకు ప్రధాని మోడీ ప్రోత్సాహం అందిస్తున్నారని చెప్పారు. చేనేత రంగంలో అవసరమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టేం దుకు కేంద్రం సిద్ధంగా ఉందని, నేతన్నలు సమగ్రమైన ప్రణాళికతో వస్తే భారత ప్రభుత్వంతో మాట్లాడేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని వారం రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మాదా పూర్ శిల్పారామంలో హ్యాండ్లూమ్ డే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా 7 వరల్డ్ క్లాస్ టెక్స్టైల్ పరిశ్రమలు ఇస్తే

అందులో ఒకటి తెలంగాణకు కేటాయించారని, వరంగల్ లో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్.. దాదా పు రూ.10వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షిం చనుందని వివరించారు. ఈ టెక్స్టైల్ పార్కు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2 లక్షల మందికి ఉ పాధి లభిం చనుందని చెప్పారు. ప్రధాని మోదీ చొరవతో తెలంగాణలో 100 ఎలక్ట్రానిక్ జాక్వార్డ్స్ పంపిణీ జరి గిందని తెలిపారు. హ్యాండ్లూమ్ల ఏర్పాటు, నేతన్న లకు ప్రోత్సాహం అందించేందుకు రూ.70 కోట్ల ముద్ర రుణాలు కూడా అందించామన్నారు. చేనేత రంగం పురోగతికి కేంద్రం అన్నిరకాలుగా అండగా నిలుస్తుంద ని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ ఉపాధి కల్పన చేనేత రంగంలోనే ఉందని, దాదాపు 5 కోట్లమందికి ఈ రంగం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తోందన్నారు. ఈ రంగాన్ని కేంద్రప్రభుత్వం మేకిన్ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రోత్సహించిందని గుర్తు చేశారు. 5 ఎఫ్ స్ట్రాటజీని అమలు చేస్తోందని, ఫామ్లు ఫైబర్, ఫాబ్రిక్, ఫ్యాషన్, పారిన్ మార్కెట్వీజన్తో కేంద్రం ముందుకెళ్తోందని వివరించారు. దీంతో గత 11 ఏళ్లలో చేనేత రంగం ఏటేటా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. దేశ జీడీపీలో 2.3 శాతంగా ఉ ందని, పారిశ్రామిక ఉత్పత్తి లో 13 శాతం చేనేతరంగం నుంచే వస్తోందని, 12 శాతం ఎగుమతులు మన చేనేతరంగానివేన న్నారు. దీంతో ప్రపంచ మార్కెట్ ఎలా ఉంది. మన వస్తువులను ఎలా ప్రమోట్ చేయాలనే విషయాలు త స్థానిక చేనేత కార్మికులకు తెలుస్తాయన్నారు. దేశ ఆర్థిక - వ్యవస్థలో చేనేత రంగానిది కీలకపాత్ర అని, అటువంటి చేనేత పరిశ్రమకు దురదృష్టవశాత్తు అనేక రకాల ఇబ్బందులు వస్తున్నాయన్నారు. దేశానికి విదేశీ మారక ద్రవ్యం తీసుకురావడంలో చేనేత కార్మికులు విశేష పాత్ర పోషిస్తున్నారన్నారు. దేశంలో పరిపాలన, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో అనేక సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని, గత కేబినెట్ భేటీలో ప్రధాని మోదీ చెప్పారని తెలిపారు.

# ఉత్తరప్రదేశ్‌లో వరదలు

**రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపిలేని వానలు.. 17 జిల్లాలు జలమయం**
**ప్రమాద స్థాయిని దాటిప్రవహిస్తున్న పలు నదులు**
**నీట మునిగిన వందలాది గ్రామాలు**
**ప్రయాగ్‌రాజ్‌లో 15 వేల ఇళ్లలోకి నీరు**
**కొనసాగుతున్న సహాయక చర్యలు**



**లఖ్‌నవూ :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ఉత్తరప్రదేశ్‌లోని పలు జిల్లాలను వరదలు ముంచెత్తాయి. వందలాది గ్రామా లు, కొన్ని నగరాలు పూర్తిగా నీట మునిగాయి. జన జీవనం స్తంభించిపోయింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, సహాయక సిబ్బంది రంగంలోకి దిగి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కాన్పూర్‌నగర్, లఖింపూర్ ఖేరీ, ఆగ్రా, ఔరారియా, చిత్రకూట్, బల్లియా, బందా, ఘాజీపూర్, మీర్జాపూర్, ప్రయాగ్‌రాజ్, వారాణసీ, చందౌలీ సహా 17 జిల్లాలను వరదలు ప్రభావితం చేశాయి. గంగా, యమునా, రామగంగా, గోమతి సహా పలు నదులు ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్, వారాణసీ నగరాలు పూర్తిగా నీట మునిగాయి. ఒక్క ప్రయాగ్‌రాజ్‌లోనే 15 వేల ఇళ్లలోకి వరద నీరు చేరింది. పలు ప్రాంతాల్లో పీకల్లోతు వరద నీటిలో సురక్షిత ప్రాంతాలకు చేరేందుకు అక్కడి జనం పడుతున్న ఇబ్బందుల తాలుకు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'వరదలతో 37 తహసీళ్లలోని 402 గ్రామాలకు చెందిన 84,392 మంది ప్రజలు ప్రభావితమయ్యారు.

47 వేలకు పైగా మందికి తక్షణ సాయం అందించాం. క్షేత్రస్థాయిలో సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. 493 పడవలు, బోట్ల ద్వారా ఆహారం ప్యాకెట్లు, అవసరమైన సామగ్రిని పంపిణీ చేస్తున్నాం' అని విపత్తు నిర్వహణ కమిషనర్ భానుచంద్ర గోస్వామి ఓ ప్రకటలో తెలిపారు. మంత్రి స్వతంత్రదేవ్ సింగ్ హమీర్‌పూర్‌లోని వర ద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. సహాయక శిబిరాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఇక రాబోయే 24 గంట ల్లో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు ప్రకటించారు. వరదల నేపథ్యంలో సర్కారుపై ప్రతిపక్ష నేత, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టును బీజేపీ అపహాస్యం చేసిందని విమర్శించారు. 'ప్రయాగ్‌రాజ్‌లో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినా అక్కడి ప్రజలకు వరద ముంపు కష్టాలు తప్పలేదు. బీజేపీ నేతల అవినీతిని అక్కడి నీటి గుంతలే స్పష్టం చేస్తున్నాయి. స్మార్ట్ సిటీ భావనపై నీళ్లు చల్లిన కాషాయ పార్టీ నేతలు తమ పడవల్లో ఎక్కడికో అదృశ్యమయ్యారు?' అంటూ 'ఎక్స్'లో ఎద్దేవా చేశారు.



# రాష్ట్రపతితో ప్రధాని మోడీ భేటీ

**పార్లమెంట్లో ప్రతిష్టంభన నేపథ్యంలో సమావేశం**



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారమిక్కడ రాష్ట్రపతి భవన్లో భేటీ అయ్యారు. ఇదే విషయాన్ని ఎక్స్లో చేసిన ఒక పోస్ట్లో రాష్ట్రపతి భవన్ నిర్ధారించింది. బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ఎన్నికల కమిషన్ ఆ రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) పై చర్చకు పట్టుబడుతూ పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు అడ్డుకుంటున్న నేపథ్యంలో రాష్ట్రపతితో మోడీ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ వర్షకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్పై సుదీర్ఘమైన చర్చ తప్ప మరే ఇతర కార్యకలాపాలు ఇప్పటివరకు జరగలేదు. రష్యా నుంచి మిలటరీ సామాగ్రి, చమురును కొంటున్న కారణంగా భారత్ ఎగుమతులపై 25 శాతం సుంకాలను, పెనాల్టీని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొద్ది రోజుల తర్వాత రాష్ట్రపతి, ప్రధానమంత్రుల మధ్య సమావేశం చోటు చేసుకోవడం గమనార్హం. రాష్ట్రపతిని ప్రధాని మోడీ మే 7వ తేదీన చివరిసారిగా కలుసుకున్నా రు. పాకిస్తాన్లో, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్లో ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ సాయుధ బలగాలు వైమానిక దాడులు జరిపిన కొద్ది గంటల తర్వాత రాష్ట్రపతిని ప్రధాని కలుసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి ఆమెకు వివరించారు. ఆరోగ్య కారణాలతో జగదీప్ ధన్ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికీ రాజీనామా చేయడం, ఆ పదవికి ఎన్నికను సెప్టెంబర్ 9వ తేదీన నిర్వహిస్తామని ఎన్నికల కమిషన్ ప్రకటించిన కొద్ది రోజుల తర్వాత రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోడీ భేటీ కావడం విశేషం.

# ఆరుగురిని మింగేసిన గ్రానైట్ క్వారీ

**బండరాయి పడి వలస కూలీల దుర్మరణం.. బాపట్ల జిల్లాలో ఘోరం**
**మరో 8 మందికి గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం**
**మృతులు, క్షతగ్రాత్రులు అంతా ఒడిశావాసులే**
**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి.. విచారణకు ఆదేశం**
**క్వారీల్లో భద్రతా ప్రమాణాలపై అనుమానాలు**



**బాపట్ల :** వారంతా ఒడిశా నుంచి వచ్చిన వలస కూలీలు.. రెక్కాడితే కాని డొక్కాడని బతుకులు. ఎక్కడ పని దొరికితే అక్కడికి వలస వెళ్లడం.. వచ్చిన డబ్బుతో కడుపు నింపుకోవడం.. ఇదే వారి జీవితం. ఈ క్రమంలో రాష్ట్రం కాని రాష్ట్రానికి వలస వచ్చిన ఆ పేద బతుకుల్ని గ్రానైట్ రాయి మింగేసింది. ఒకరిద్దరు కాదు ఏకంగా ఆరుగురు ఒకే బండ కింద నలిగి పోయారు. ఇంతకాలం కలిసి మెలిసి పని చేసిన ఇద్దరు స్నేహితులనూ మృత్యువు కబళించింది. స్నేహితుల దినోత్సవం నాడే ఈ దారుణం జరిగింది. ఆ కుటుంబాల్లో తీరని శోకాన్ని నింపింది. బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలోని సత్యకృష్ణ గ్రానైట్స్‌లో ఆదివారం ఉదయం ఈ ఘోరం చోటుచేసుకుంది.

**అసలేం జరిగింది?!**

శనివారం రాత్రి కురిసిన వర్షానికి క్వారీలో ఉన్న గ్రానైట్ రాళ్ల మధ్య సీఫేజ్ ఏర్పడిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. వర్షం నీటికి మధ్యలో ఉన్న మట్టి కొంచెంకొంచెంగా కరిగి తొలగిపోయింది. ఎప్పటిలాగే ఆదివారం ఉదయం కార్మికులు పనికి వెళ్లారు. దాదాపు పదిన్నర సమయంలో క్వారీ అంచు ఒక్కసారిగా విరిగిపడడంతో అక్కడికక్కడే నలుగురు కూలీలు మృతి చెందారు. గాయడిన వారిని నరసరావుపేట ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరో ఇద్దరు ప్రాణాలొదిలారు. మృతులు ఒడిశాకు చెందిన దండా బడత్యా(48), టుకునదలాయ్(37), బనమల చెహ్రా(30), భాస్కర్ బిషోయ్(40), సైంతోష్ గౌడ(36), మ-ఎస్సాజన(43)గా గుర్తించారు. మరో 8 మందికి చికిత్స పొందుతుండగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనా స్థలాన్ని ఎస్పీ తుషార్‌డూడి పరిశీలించారు. నరసరావుపేట వైద్యశాలలో చికిత్స పొందుతున్న కూలీలను కలెక్టర్ వెంకటమురళి పరామర్శించారు.

**విచారణకు సీఎం ఆదేశాలు**

వలస కూలీల మృతి విషయం తెలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంకటమురళికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడడంతో పాటు ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరపాలని ఆదేశించారు. క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలవడం కలచివేసిందని మంత్రి లోకేశ్ అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు. మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్‌లు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించడంతో పాటు, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు బాపట్ల జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రమాదానికి కారణాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

# మానవ సహిత రోదసీ యాత్రలకు హోప్

**లద్దాఖ్ 4,530 మీటర్ల ఎత్తున ఇస్రో ప్రాజెక్ట్**
**అంతరిక్షంలో పరిస్థితులతో ఆవాసం ఏర్పాటు**
**రెండు మాడ్యూళ్ల ఆవాసంలో ఇద్దరు వ్యోమగాములకు చోటు**
**ఆగస్టు 10వరకు హోప్ ప్రయోగాలు, పరీక్షలు**
**భారతీయుడు చందమామను చేరడానికి రిహార్సల్**

**న్యూఢిల్లీ:** భవిష్యత్తులో చంద్రుడికి, మార్స్కు మానవ సాహిత అంతరిక్ష యాత్రలకు సంబంధించిన సన్నాహకాల్లో భాగంగా లద్దాఖ్ లోని త్సో కర్ లోయలో హిమాలయన్ ఔట్పోస్ట్ ఫర్ ప్లానెటరీ ఎక్స్ ప్లోరేషన్(హోప్) మిషన్ ను భారతీయ అంతరిక్ష పరిశోధన సంస(ఇస్రో) ఆగస్టు ఒకటవ తేదీ నుంచి మొదలుపెట్టింది. సముద్ర మట్టానికి 4,530 మీట ర్ల ఎత్తున తక్కువ వాయు పీడనంతో, అత్యధిక అల్ట్రా వయొలెట్ రేడియేషన్ తో కూడిన శీతల ఎడారిలో నెలకొల్పిన హోప్ మిషన్ ఈ నెల 10వ తేదీ వరకు కొనసాగుతుంది. గ్రహాలపై వ్యోమగాముల ఎదుర్కొనే పరిస్థితులపై భూమిపైన పరీక్షించేందుకు ఒక సరైన ప్రాంతంగా త్సోకర్ లోయ గుర్తింపు పొందింది. హోప్లో అంతర్గతంగా అనుసంధా నమైన రెండు మాడ్యూల్స్ ఉంటాయి. 8 మీటర్ల వెడల్పు ఉన్న ఒక మాడ్యూల్ వ్యోమగా ములు నివసించడానికి ఉద్దేశించినది. 5 మీటర్ల వెడల్పు ఉన్న రెండవ మాడ్యూల్లో నిత్యావసరా లు,సామాగ్రి, సి) స్టమ్స్ ఉంటాయి. ఈ కుదురైన ఆవాసంలో హైడ్రోపోనిక్ సాగుబడి, కిచెన్, పారిశుద్ధ్యానికి అవసరమైన ఏర్పాట్లు, లైటింగ్తో పాటుగా అంతరిక్ష మిషన్లలో ఉపయో గించే లైఫ్-సపోర్ట్ సిస్టమ్స్ కూడా ఉంటాయి. 10 రోజుల మిషన్లో భాగంగా అంతరిక్ష వాతావ రణంతో కూడిన హోప్ ఆవాసంలో ఇద్దరు వ్యోమగాములు విడిది చేస్తారు. రోదసీ తరహాలో ఏకాంత వాసంలో దైహికంగా, మానసికంగా స్పం దించే తీరుపైన, ఆక్సిజన్ తక్కువగా ఉన్న వాతావరణంపైన, ఇతర ఒత్తిళ్లపైన ప్రయోగాలు చేస్తారు. ఐఐటీ బాంబే, ఐఐటీ హైదరాబాద్, ఐఐఎస్టి త్రివేండ్రం, ఆర్జీసీబీ త్రివేండ్రం, ఏరోస్పేస్ మెడిసిన్కు చెందిన పరిశోధకులు హోప్లో ఉంటున్న ఇద్దరి ఆరోగ్య పరిస్థితి, గ్రహ ఉపరితల కార్యకలాపాలు, మైక్రోబియల్ కలెక్షన్, అడ్వాన్స్డ్ మెడికల్ టెక్నాలజీలపై అధ్యయనాలు చేస్తారు. పారిశ్రామిక భాగస్వాములు, పరిశోధక సంస్థల తోడ్పాటుతో ఇస్రోకు చెందిన హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్ హోప్ ప్రాజెక్టుకు నేతృత్వం వహిస్తోంది. భవిష్యత్తులో భూమిపై గగనతలాన మానవులు నిలకడగా ఉండటానికి అవసర మైన టెక్నాలజీలు, ప్రొటోకాల్స్ను అభివృద్ధి చేసుకోవ డంలో ఓ రిహార్సల్గా ఈ మిషన్ భారత్కు ఉపకరిస్తుంది. 2040నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలు మోపడంతో పాటుగా అదే సమయంలో మార్స్ మిషన్లు చేపట్టడమే లక్ష్యంగా భారత్కు ఉన్న విస్తృతమైన దృక్కోణంలో హోప్ ఓ భాగంగా ఉంటుంది.

# యూపీలో కాలువలోకి కారు.. 11 మంది మృతి



**గోండా :** ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. పృథ్వీనాథ్ ఆలయ దర్శనం కోసం భక్తులతో బయలుదేరిన ఓ బొలేరో వాహనం అదుపుతప్పి కాలువలో పడిపోయింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మందితో సహా పదకొండు మంది మృతి చెందారు. మరో నలుగురు గాయపడ్డారు. పృథ్వీనాథ్ ఆలయానికి 15 మంది బొలేరో వాహనంలో బయలుదేరారు. మార్గం మధ్యలో కారు అదుపుతప్పి సరయు కాలువలో పడిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులు, రెస్క్యూ బృందాలతో కలిసి మృతదేహాలను వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుల్లో ఆరుగురు మహిళలు, ఇద్దరు పురుషులు, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు పేర్కొన్నారు. గాయపడిన వారికి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

# అదనపు లగేజీ విషయంలో గొడవ..

**స్పైస్‌జెట్ సిబ్బందిపై సైనికాధికారి దాడి**

**శ్రీనగర్ :** స్పైస్‌జెట్ సిబ్బందిపై ఓ సైనికాధికారి దాడి చేసిన ఘటన శ్రీనగర్ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. అదనపు లగేజీ విషయమై జరిగిన వివాదం కాస్తా ముదరడంతో ఆర్మీ అధికారి విమానయాన సిబ్బంది నలుగురిపై దాడి చేశారు. జులై 26న జరిగిన ఈ ఘటనలో ఓ ఉద్యోగికి వెన్నెముకకు తీవ్ర గాయమైంది. ఈ మేరకు స్పైస్‌జెట్ సంస్థ ఓ ప్రకటనలో వివరాలను వెల్లడించింది. శ్రీనగర్ నుంచి ఢిల్లీకి వెళ్తున్న స్పైస్‌జెట్ విమానంలో ప్రయాణించేందుకు ఆర్మీ అధికారి రితేశ్‌కుమార్ సింగ్ 16 కిలోల లగేజీతో వచ్చినట్లు తెలిపింది. అయితే, 7 కిలోల వరకే ఉచితమని, మిగిలిన లగేజీకి రుసుము చెల్లించాలని సిబ్బంది కోరారు. తిరస్కరించిన ఆయన.. బోర్డింగ్ ప్రక్రియను పూర్తి చేయకుండానే బలవంతంగా ఏరోబ్రిడ్జి వద్దకు వెళ్లారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఆయన్ను వెనక్కి తీసుకొచ్చారు. అక్కడికి వచ్చిన ఆయన స్పైస్‌జెట్ సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పిడిగుద్దులు గుద్దడంతో పాటు, కింద పడిన ఓ ఉద్యోగిని బలంగా తన్నారు. దీంతో అతని వెన్నెముకలో ఎముక విరిగింది. అలాగే ఓ బోర్డు తీసుకొని బలంగా కొట్టారు. మరో ఉద్యోగి దవడకు తీవ్ర గాయమైంది. ఇంకొకరికి ముక్కులో నుంచి రక్తం వచ్చింది. తీవ్రగాయాలైన ఉద్యోగులు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ వ్యవహారంలో ఆర్మీ అధికారిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.



# తల్లి పాల ఉత్పత్తిని పెంచడానికి సహాయపడే 5 ఆహారాలు

ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవం నిర్వహిస్తారు. దీని ముఖ్య ఉద్దేశం, తల్లిపాలు ఇచ్చే ప్రాధాన్యతను తెలియజేయడం. తల్లి, శిశువుల ఆరోగ్యానికి దాని ప్రయోజనాలపై అవగాహన కల్పించడం, శిశువు ఆరోగ్యవంతంగా పెరిగేందుకు తల్లిపాలు ఎంత అవసరమో వివరించడం.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) యూనిసెఫ్ నివేదికల ప్రకారం, తల్లిపాలు శిశువుకు ఆరవ మాసం వరకు పూర్తి ఆహారంగా సరిపోతుంది. ఇందులో శిశువుకు అవసరమైన ప్రతీ పోషకాలు సహజంగా ఉంటాయి. తల్లిపాలు వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇన్ఫెక్షన్లు, అలర్జీలు తగ్గుతాయి. తల్లికి కూడా ఉపశమనం కలిగించే హార్మోన్లు విడుదల అవుతాయి.

**ఫార్ములా ఫీడింగ్:**

ఈ రోజుల్లో, కొన్ని కారణాల వల్ల తల్లులు ఫార్ములా ఫీడింగ్ వైపు మొగ్గుచూపుతున్నారు. ఉద్యోగ భారం, తగినంత పాల ఉత్పత్తి లేకపోవడం, వైద్య సమస్యలు లేదా సిజేరియన్ డెలివరీ, సామాజిక ఒత్తిడి లేదా అవగాహన లేకపోవడం వల్ల ఫార్ములా ఫీడింగ్ చేస్తారు. కానీ, ఫార్ములా ఫీడింగ్ తల్లిపాలకు సరైన ప్రత్యామ్నాయంగా పరిగణించలేం. ఎందుకంటే, తల్లిపాలలో ఉండే అన్ని రకాల రక్షణ గుణాలు ఫార్ములాలో ఉండవు. కాబట్టి, తల్లిపాలు ఉత్పత్తి పెంచే సహాయక ఆహారాలు కొన్ని ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**మెంతి గింజలు:**

మెంతులు చనుబాలివ్వడాన్ని ప్రోత్సహిస్తాయని నమ్ముతారు. మెంతి గింజలలోని సమ్మేళనాలు తల్లిపాల ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇది శిశువుకు అవసరమైన పోషకాహారాన్ని అందించడంలో సహాయపడుతుంది.

**పాలకూర, ఆకుకూరలు:**

పాలకూర వంటి ఆకుకూరలు కాల్షియం, ఇనుము, ఫోలేట్‌తో నిండి ఉంటాయి. ఇవన్నీ పాలిచ్చే తల్లులకు అవసరమైన పోషకాలు.

**గింజలు, విత్తనాలు:**

బాదం, అవిసె గింజలు, నువ్వులు ఆరోగ్యకరమైన కొవ్వులు, కాల్షియం, ప్రోటీన్లతో సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ తల్లి పాలకు ముఖ్యమైనవి. వాటిలో పాల ఉత్పత్తికి సహాయపడే ఫైటోఈస్ట్రోజెన్‌లు ఉంటాయి. ఒక గుప్పెడు గింజలు లేదా ఒక చెంచా విత్తన మిశ్రమం.. తల్లిపాలు ఇచ్చే తల్లులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

**బార్లీ నీరు:**

బార్లీ అనేది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడే సహజమైన గెలాక్టాగోగ్. బార్లీ నీరు జీర్ణం కావడం సులభం. పాలు స్రావం కావడానికి సహాయపడుతుంది.

**వెల్లుల్లి:**

వెల్లుల్లి ఒక ప్రసిద్ధ ఆహారం. ఇది దాని లాక్టోజెనిక్ లక్షణాల కారణంగా పాల సరఫరాను పెంచుతుంది. ఇది తల్లి పాల రుచిని కూడా పెంచుతుంది, ఇది శిశువు ఎక్కువసేపు పాలు తాగేలా చేస్తుంది.

# ఫైబర్ ఎందుకు ముఖ్యం?

## శరీరానికి ఇది ఏ విధంగా ఉపయోగపడుతుంది?




మన శరీరం సరిగ్గా పనిచేయడానికి చాలా పోషకాలు అవసరం. వీటిలో ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ ఉన్నాయి. తరచుగా ప్రజలు విటమిన్లు, ఖనిజాల గురించి మాట్లాడుతారు. కానీ, ఫైబర్ గురించి తక్కువ చర్చ జరుగుతుంది. ఫైబర్ శరీరానికి చాలా ముఖ్యమైనదని, దాని లోపం అనేక తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, శరీరానికి ఫైబర్ ఎందుకు ముఖ్యం? ఇది ఏ విధంగా ఉపయోగపడుతుంది? దాని లోపాన్ని ఎలా అధిగమించవచ్చు? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఫైబర్ రెండు రకాలు - కరిగేది, కరగనిది. కరిగే ఫైబర్ నీటిలో కరిగి జెల్‌ను ఏర్పరుస్తుంది. ఇది రక్తంలో కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. కరగని ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఫైబర్ కడుపు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.

**ఫైబర్ అందకపోతే తీవ్రమైన పరిస్థితులు**

శరీరానికి తగినంత ఫైబర్ అందకపోతే మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం, బరువు పెరగడం, మధుమేహం వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. దీర్ఘకాలిక ఫైబర్ లేకపోవడం వల్ల గుండె జబ్బులు, పెద్దప్రేగు క్యాన్సర్, అధిక కొలెస్ట్రాల్ వంటి తీవ్రమైన పరిస్థితులు కూడా వస్తాయి. ప్రాసెస్ చేసిన ఆహారం, ఫాస్ట్ ఫుడ్‌లో ఫైబర్ పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. అందుకే ప్రజలు వీలైనంత తక్కువ జంక్ ఫుడ్ తినమని సలహా ఇస్తారు. పండ్లు, కూరగాయలలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి, ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోవాలి.

**రోజుకు 25 నుండి 35 గ్రాముల ఫైబర్**

డైటీషియన్ల ప్రకారం, ఒక యుక్త వయసు ఉన్నవారు రోజుకు 25 నుండి 35 గ్రాముల ఫైబర్ తీసుకోవాలి. ఈ మొత్తం వ్యక్తి వయస్సు, లింగం, జీవనశైలిని బట్టి కొద్దిగా మారవచ్చు. భారతదేశంలో చాలా మంది ప్రజలు తమ ఆహారంలో సగటున 10-15 గ్రాముల ఫైబర్ కలిగి ఉంటారు. ఇది అవసరమైన పరిమాణం కంటే చాలా తక్కువ. అలాంటి వ్యక్తులు ఓట్స్, బ్రౌన్ రైస్, బార్లీ, ఆపిల్, జామ, నారింజ, క్యారెట్, పాలకూర, లేడీఫింగర్, బీన్స్, అవిసె గింజలు, చియా గింజలు వంటి వాటిని చేర్చుకోవాలి.

**ఫైబర్‌ను విస్మరించవద్దు**

మీరు ఫైబర్ పెంచుకోవాలనుకుంటే, అల్పాహారంలో ఓట్స్, పండ్లు లేదా మొలకలు తినండి. మీ భోజనంలో సలాడ్ చేర్చుకోండి. తెల్ల బియ్యానికి బదులుగా బ్రౌన్ రైస్ లేదా మిల్లెట్ తినండి.

కాల్చిన చిక్‌పీస్ లేదా పండ్లను స్నాక్స్‌గా తినండి. దీనితో పాటు, తగినంత నీరు తాగటం కూడా ముఖ్యం, ఎందుకంటే ఫైబర్ కలిపిన నీరు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఫైబర్ జీర్ణక్రియకు మాత్రమే కాకుండా మొత్తం ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యం. మీరు మీ ఆహారాన్ని ఆరోగ్యంగా మార్చుకోవాలనుకుంటే, ఫైబర్‌ను విస్మరించవద్దు.

# అవిసె గింజలను రోజుకు ఎన్ని తినాలి..?

## ఏ సమయంలో తింటే మేలు జరుగుతుంది..?

ఆరోగ్యంగా ఉండాలంటే మన రోజువారి ఆహారంలో పోషకాలు కలిగిన పదార్థాలు ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఈ క్రమంలోనే అలాంటి పదార్థాలు తినేందుకు మనకు అనేకం అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో అవిసె గింజలు కూడా ఒకటి. ప్రస్తుతం చాలా మంది గింజలను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. కానీ ఏ గింజలను తినాలి, ఏ సమయంలో తినాలి, ఎంత తినాలి అనే విషయాలపై సరైన అవగాహన ఉండడం లేదు. అవిసె గింజలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే ఈ గింజలను రోజుకు 2 టేబుల్ స్పూన్ల మోతాదులో లేదా 20 గ్రాముల వరకు తినవచ్చు. ఈ విత్తనాలను ఉదయం బ్రేక్ ఫాస్ట్ సమయంలో లేదా సాయంత్రం స్నాక్స్ రూపంలోనూ తినవచ్చు. ఇలా ఈ గింజలను తింటే అనేక లాభాలను పొందవచ్చు.



**గుండె ఆరోగ్యానికి..**

అవిసె గింజలలో ఒమెగా3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఆల్ఫా లినోలినిక్ యాసిడ్ కూడా అధికంగానే ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. రక్త నాళాల వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది చాలా నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందువల్ల షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ గింజల్లో ఉండే ఫైబర్ కారణంగా పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు రోజూ ఈ గింజలను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

**అధిక బరువు తగ్గేందుకు..**

అవిసె గింజలను తినడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. మనం తినే ఆహారాల్లో ఉండే కొవ్వును కూడా శరీరం శోషించుకోదు. దీంతో బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉన్న కారణంగా వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అవిసె గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ కారణంగా ఈ గింజలను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. పొట్ట నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనుకుంటున్న వారు రోజూ అవిసె గింజలను తింటుంటే ఎంతగానో ఫలితం లభిస్తుంది.

**మోతాదుకు మించరాదు..**

అవిసె గింజల్లో లిగ్నన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే హార్మోన్లను సమతుల్యం చేస్తాయి. హార్మోన్ సమస్యలు ఉన్నవారు కూడా ఈ గింజలను రోజూ తింటే ఫలితం ఉంటుంది. అవిసె గింజలను రోజుకు 2 టేబుల్ స్పూన్ల మోతాదులోనే తినాలి. అధికంగా తింటే మలబద్ధకం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. అజీర్తి కూడా వస్తుంది. ఈ గింజలను నీటిలో నానబెట్టి తింటే చాలా సులభంగా జీర్ణం అవుతాయి. కనీసం 6 నుంచి 8 గంటల పాటు నానబెట్టాల్సి ఉంటుంది. అవిసె గింజలను తింటే జీర్ణం అయ్యేందుకు నీళ్లను అధికంగా తాగాల్సి ఉంటుంది. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు అవిసె గింజలను తినేముందు డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

# ఎరుపు రంగు పాలకూరతో ఎన్నో లాభాలు..

## తరచూ తినాల్సిందే..!

మనకు అందుబాటులో ఉన్న అనేక రకాల ఆకుకూరల్లో పాలకూర కూడా ఒకటి. దీన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. పాలకూరను తింటే అనేక పోషకాలు కూడా లభిస్తాయి. అయితే పాలకూర పేరు చెప్పగానే ఆకుపచ్చ రంగులో ఉండే ఆకులే ఊహకు వస్తాయి. కానీ మీకు తెలుసా ? ఇందులోనూ అనేక వెరైటీలు ఉన్నాయి. వాటిల్లో ఎర్ర పాలకూర కూడా ఒకటి. ఇది ముదురు ఊదా రంగులోనూ ఉంటుంది. మార్కెట్‌లో మనకు ఈ పాలకూర కూడా లభిస్తుంది. ఎరుపు రంగు పాలకూరలో ఆంథోసయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే ఆ కూరకు ఎరుపు రంగు వస్తుంది. ఆకుపచ్చ రంగు పాలకూరలాగే ఎరుపు రంగు పాలకూర కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



**యాంటీ ఆక్సిడెంట్లు అధికం..**

ఎరుపు రంగు పాలకూరలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇందులో బీటా సయనిన్స్, ఆంథోసయనిన్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆకుపచ్చ పాలకూరలో ఉండవు. అందువల్ల ఎరుపు రంగు పాలకూరను తింటే యాంటీ ఆక్సిడెంట్లను అధిక మొత్తంలో పొందవచ్చు. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య చాయలు తగ్గుతాయి. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. దీంతో ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ పాలకూరను తింటే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

ఎరుపు రంగు పాలకూరలో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. నైట్రిక్ ఆక్సైడ్ వల్ల రక్త నాళాలపై పడే ఒత్తిడి తగ్గి రక్త నాళాలు ప్రశాంతంగా మారుతాయి. రక్త నాళాలు వెడల్పు అవుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల గుండెపై పడే భారం తగ్గుతుంది. ముఖ్యంగా బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు ఈ పాలకూరను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. ఈ పాలకూరను తింటే శరీరంలోని కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా లభిస్తాయి. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. ఈ పాలకూరను తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి.

**శరీర శక్తి సామర్థ్యాలకు..**

రోజూ శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు ఎరుపు రంగు పాలకూర జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. దీని వల్ల శరీరం కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతుంది. దీంతో ఉత్సాహంగా మారుతారు. మళ్లీ యాక్టివ్‌గా పనిచేస్తారు. శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. కండరాలకు మరమ్మత్తులు జరుగుతాయి. కండరాలు త్వరగా కోలుకుని శక్తిని పుంజుకుంటాయి. దీంతో మళ్లీ దృఢంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. ఎరుపు రంగు పాలకూరలో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పాలకూర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా ఎరుపు రంగు పాలకూరతో అనేక లాభాలను పొందవచ్చు. కనుక దీన్ని తరచూ తినాలి.

# స్పోర్ట్స్ కాంక్లేవ్ సదస్సు సక్సెస్




**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం క్రీడా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా ప్రాధి కార సంస్థ సమన్వయంతో శనివా రం హైదరాబాద్ హెచ్ఐసీసీ నోవా టెల్ లో స్పోర్ట్స్ కాంప్లెవ్ పేరిట ని ర్వహించిన సదస్సు విజయవమైం ది. తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన క్రీడా విధా నం 2025 ను అధికారికంగా విడు దల చేసి జాతీయస్థాయిలో విస్తృతంగా పరిచయం చేయాలన్న ల క్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చిన విషయం తెలిసిందే. ఈ కార్య క్రమంలో లెజెండరీ క్రీడాకారులు అ భినవ్ బింద్ర అనిల్ కుంబ్లె,పుల్లెల గోపీచంద్ గగన్ నారంగ్ అంజు జా ర్జి ప్రఖ్యాత క్రీడా విశ్లేషకులు చారు శర్మ తో పాటు వరల్డ్ అథ్లెటిక్స్ కమి టీ వైస్ చైర్మన్ అదిల్లె సుమారివాలా, ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరే షన్ అధ్యక్షులు కళ్యాణ్ చౌబె, తో పాటు ఫలువు పలువురు ఫెడరేషన్ ప్రతినిధులు మాజీ ఒలంపియన్లు జాతీయ అంతర్జాతీయ క్రీడాకారు లు తెలంగాణ వివిధ క్రీడా సంఘా ల ప్రతినిధులు, స్కూల్ గేమ్ ఫెడరే షన్ ప్రతినిధులు మె-ుత్తంగా యావ త్ క్రీడా సమాజం ఈ సమావేశానికి హాజరు కావడంవిశేషం. అదే సమ యంలో క్రీడారంగా నిష్ణాత్తులు, క్రీడా జర్న లిస్టులు పానల్ డిస్క షన్స్ లో తమ అభిప్రాయాలు తెలి యజేయడంతో స్పోర్ట్స్ కాంక్లేవ్ సూపర్ సక్సెస్ అయ్యిందని చెప్ప వచ్చు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో....**

సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యకు క్రీడలకు ప్రాధాన్యతను ఇ స్తామని పలు సందర్భాల్లో చెప్పిన ట్లుగా క్రీడల శాఖ బడ్జెట్ ను పెంచడం వివిధ క్రీడా ప్రోత్సాహక కా ర్యక్రమాలు నిర్వహించడం తెలం గాణ క్రీడా విధానము పటిష్టంగా రూపొందించి అమలు పరుస్తామని ప్రకటించడం గతంలో ఏ ముఖ్య మంత్రి కూడా క్రీడల కోసం ఇవ్వని సమయాన్ని ఇస్తూ పలు క్రీడా కార్య క్రమాలు ఆయన స్వయంగా పాల్గొ నడం తో స్తబ్దుగా ఉన్న క్రీడారంగం ఒక్కసారిగా క్రియాశీలం అయిపో యింది.

క్రీడా విధానం రూపకల్పనపై అనేక సార్లు ఆయన సమీక్షలు చేసి తన ఆలోచనలు అధికారులతో పంచుకున్నారు. ఎంతో శ్రద్ధతో ఆసక్తితో రూపొందించిన క్రీడా విధానం పక డ్బందీగా అమలు చేయాలన్న సీ ఎం రేవంత్ ఆలోచన మేరకు రూ పొందించబడిన ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ లో పాల్గొనడానికి ఆయన ఢిల్లీలో జరిగిన న్యాయవిభాగం సదస్సు కా ర్యక్రమాన్ని ముగించుకొని వెంటనే హైదరాబాద్ కు బయలుదేరి రావ డం ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయ డం పట్ల హర్షం వ్యక్తం అవుతోంది.

**పక్కాగా పకడ్బందీ ఏర్పాట్లు..**

క్రీడా విధానాన్ని కాగితాలకే పరి మితం చేయకుండా దాన్ని అమ లులో అధికారులను కచ్చితంగా శు ద్ధి చూపించాలని గతంలో ఆయన ప్రకటించారు. ఇటీవల క్యాబినెట్ నూతన క్రీడా విధానం 2025 ను ఆమోదించడం అందుకు అనుగు ణంగా వివిధ వ్యక్తులను క్రీడా సం స్థలను అమలులో భాగం చేస్తూ ప లు సంస్థలతో ఎంవోయూలు కుదు ర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని వి జయవంతంగా నిర్వహించాలని ఆ యన ఇచ్చిన ఆదేశం ఆదేశాల మే రకు అధికారులు పకడ్బందీ ఏర్పా ట్లు చేశారు. గత 15 రోజులుగా అధి కారులు జాతీయస్థాయిలో ఉన్న ప్ర ముఖ క్రీడాకారులతో ఫెడరేషన్ ప్ర తినిధులతో వివిధ సంస్థల ప్రతిని ధులతో చర్చించి అర్థవంతంగా స్పో ర్ట్స్ కాంక్లేవ్ నిర్వహించడమ-ులో స క్సెస్ సాధించారు. వివిధ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఎం ఓయూలు క్రీడారంగంలో మార్పులు తీసుకువస్తాయని క్రీడా సమాజం ఆశిస్తుంది. క్రీడాభివృద్ధిలో పలువురిని భాగ స్వామ్యం చేయడం పట్ల ప బ్లిక్ ప్రై వేట్ భాగస్వామ్యంతో క్రీడ ల అభివృద్ధికి దోహదం చేస్తుందని అభిప్రా యం వ్యక్తం అవుతోంది.

**స్పోర్ట్స్ హబ్ గా తెలంగాణ**

స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణ కోసం 14 మంది క్రీడా ప్రముఖుల తో పాలకమండలిని ప్రకటించడం, తెలంగాణలో క్రీడల అభివృద్ధికి తె లంగాణ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఫండ్ ( టీఎస్ డిఎఫ్ ) ను ఏర్పాటు చేయ డం, జిల్లాలలో క్రీడల అభివృద్ధి కొ రకు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉం డే క్రూషియల్ ఫండ్స్ నుంచి 10% నిధులు క్రీడల అభివృద్ధికి కేటాయించడం వినూత్నమైన ఆలో చనలు గా క్రీడా వర్గాల నుండి హ ర్షం వ్యక్తం అవుతోంది.

**భవిష్యత్ లో మరిన్ని సదస్సు లు**

స్పోర్ట్స్ కాంక్లేవ్ సూపర్ హిట్ కావ డంతో అదే స్ఫూర్తితో మరిన్ని స దస్సులు నిర్వహించాలని, రాష్ట్రం లో ఉన్న క్రీడారంగ మేధావులతో వివిధ సంస్థల ప్రతినిధులతో ఇటు వంటి చర్చ గోష్టులు నిర్వహించాలని కేవలం హైదరాబాద్ కే పరిమి తం కాకుండా వివిధ జిల్లా కేంద్రాల్లో కూడా వివిధ సంస్థల సహకారంతో ఇటువంటి సదస్సులు నిర్వహించే ఆలోచనలు అధికారులు చేస్తున్న ట్లు తెలుస్తోంది. ఆగస్టు 29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవం పురస్క రించుకొని నాలుగైదు రోజుల ముం దు నుండే ఇటువంటి కార్యక్రమాలు

నిర్వహించాలని భావిస్తున్నట్లు తె లంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పేర్కొన్నారు. దీని విషయంలో అధికారులతో చర్చించి కార్యక్రమాలను ప్రకటిస్తామని ఆ యన అన్నారు. ప్రకటించిన క్రీడా విధానం కాగితాలకే పరిమితం కా కుండా ఒలంపిక్స్ పతకాలే లక్ష్యం గా క్రీడా శాఖ పని చేయాలన్న సీఎం రేవంత్ ఆలోచనల మేరకు తెలం గాణ స్పోర్ట్స్ అథారిటీ పనిచే య బోతుందని దీనితో స్పోర్ట్స్ అథా రిటీ బాధ్యతలు మరింత పెరిగా యని వెల్లడించారు.

# 'ఎన్ఆర్ఈజీఎస్' ఉద్యోగుల 'పే స్కేల్' కోసం కృషి చేస్తా

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**యాదగిరిగుట్ట :** రాష్ట్రంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్ఆర్ఈజీఎస్) కాంట్రాక్ట్ ఉద్యోగులైన టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు 'పే స్కేల్' వర్తింపజేయడానికి ప్రభుత్వంతో చర్చించి అసెంబ్లీలో సైతం ప్రస్తావిస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు. ఆదివారం యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. పేదలకు మూడు పూటలా బువ్వ పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం బడ్జెట్ ను తగ్గించడమే కాకుండా.. పని దినాలను సైతం తగ్గించి పేదల నోటికాడి ముద్దను లాక్కోవాలని చూస్తోందని విమర్శించారు. ఇక గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల కృషి అమోఘమని కొనియాడారు. గ్రామాల నుండి వలసలు ఆపడానికి, సొంత గ్రామాల్లోనే పేదలకు ఉపాధి కల్పించడానికి.. 20 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తెచ్చిందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ పేదలకు పని కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులకు పే స్కేల్ లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగుల పే స్కేల్ తో పాటు, జాబ్ రెగ్యులరైజేషన్, టీఏ, డీఏలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించడానికి సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగులు పట్టణంలోని వైకుంఠ ద్వారం వరకు ర్యాలీగా వెళ్లి.. తమ సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రార్థిస్తూ నారసింహుడి పాదాలకు వినతిపత్రం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్' గౌరవ అధ్యక్షుడు గౌరవ అధ్యక్షుడు మందాడి ఉపేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, యాదగిరిగుట్ట అధ్యక్షుడు రమేష్, నాగరాజు, కోశాధికారి రాంచంద్రయ్యచారి, కాంట్రాక్ట్ ఉద్యోగులు చంద్రశేఖర్, కృష్ణ, అశోక్, వెంకట్ తదితరులు ఉన్నారు.



# యాదగిరిగుట్టలో భక్తుల కిటకిట

## ధర్మదర్శనానికి 2 గంటలు, స్పెషల్ దర్శనానికి అరగంట సమయం

## ఆదివారం ఆలయానికి రూ.44.57 లక్షల ఆదాయం

యాదగిరిగుట్ట :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధి ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. హైదరాబాద్ సహా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. రద్దీతో దర్శన, ప్రసాద క్యూలైన్లు, ప్రధానాలయ ప్రాంగణాలు కిటకిలాడాయి. స్వామివారి దర్శనానికి రెండు గంటలు, స్పెషల్ దర్శనానికి అరగంట సమయం పట్టింది. ఆలయంలో నిర్వహించిన నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమంలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇదిలా ఉండగా ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి



పవళింపు సేవలో ముగిశాయి. భక్తులు జరిపించిన నిత్య పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా ఆదివారం ఆలయానికి రూ.44,57,014 ఆదాయం వచ్చింది. ప్రసాద విక్రయం ద్వారా రూ.15,72,640, కొండపైకి వాహనాల ప్రవేశంతో రూ.5,05,500, వీఐపీ దర్శనాల ద్వారా రూ.7.50 లక్షలు, బ్రేక్ దర్శనాలతో రూ.4,40,100 ఇన్ కమ్ వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

# నేటి నుండి నారసింహుడి పవిత్రోత్సవాలు

## ఈ నెల 4 నుండి 6 వరకు పవిత్రోత్సవాలు

## పవిత్రోత్సవాల సందర్భంగా 5 నుండి 6 వరకు ఆర్జిత సేవలు బంద్

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో సోమవారం నుండి పవిత్రోత్సవాలు షురూ కానున్నాయి. ఈ నెల 4 నుండి 6 వరకు.. మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. సోమవారం సాయంత్రం నిర్వహించే అంకురారోపణ కార్యక్రమంతో పవిత్రోత్సవాలకు అర్చకులు శ్రీకారం చుట్టనున్నారు. 5న స్నపన తిరుమంజనం, మూలమంత్ర హవనాలు, పవిత్ర అధివాసం, పవిత్రమాలల ధారణ వంటి కైంకర్యాలను చేపట్టనున్నారు. ఇక 6న ఉదయం నిర్వహించే మహాపూర్ణాహుతితో పవిత్రోత్సవాలు పరిసమాప్తి కానున్నాయి. ఇక ఈ నెల 4 నుండి 6 వరకు మూడు రోజుల పాటు నిర్వహించే పవిత్రోత్సవాల సందర్భంగా.. 5 నుండి 6 వరకు రెండు రోజులు స్వామివారి ఆర్జిత సేవలు, నిత్య, శాశ్వత, మొక్కు కల్యాణాలు, నిత్య, శాశ్వత బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, లక్షపుష్పార్చన పూజలను తాత్కాలికంగా రద్దు చేశారు. పవిత్రోత్సవాలు ముగిసిన అనంతరం.. 7 నుండి ఆర్జిత సేవలు తిరిగి పునరుద్ధరణ కానున్నాయి.

**భక్తుల సౌకర్యార్థం లొకేషన్ క్యూఆర్ కోడ్ లు**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం.. యాదగిరిగుట్టలోని వైకుంఠ ద్వారం వద్ద, ప్రధానాలయ ప్రాంగణంలో 15 లొకేషన్లకు సంబంధించిన క్యూఆర్ కోడ్ లతో కూడిన బోర్డును ఆలయ అధికారులు ఆదివారం ఏర్పాటు చేశారు. ఆలయానికి సంబంధించిన 15 లొకేషన్ల క్యూఆర్ కోడ్ లను తమ ఫోన్ ద్వారా స్కాన్ చేస్తే.. ఆలయ సమాచారంతో పాటు భక్తులు చేరుకోవాల్సిన ప్రదేశానికి సంబంధించిన రూట్ మ్యాప్ నేవిగేషన్ చూపిస్తుంది. తద్వారా ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా భక్తుల ప్రయాణం సులభతరం అవుతుందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఆలయంలోని 15 చోట్ల ఇట్టి బోర్డులకు ఏర్పాటు చేయాలని ఈవో ఆదేశించారు.

**డొప్పల ద్వారా ఉచిత ప్రసాద వితరణ**

యాదగిరిగుట్ట దేవస్థానంలో నూతనంగా ప్రవేశపెట్టిన ఉచిత ప్రసాద వితరణ ఇకపై డొప్పల ద్వారా భక్తులకు అందజేయాలని ఆలయ ఈవో వెంకటరావు ఆలయ అధికారులను ఆదేశించారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం పశ్చిమ రాజగోపురం గుండా బయటకు వచ్చే భక్తులకు చేతుల్లో ప్రసాదం ఇస్తున్నారు. అలా కాకుండా భక్తులకు డొప్పల్లో ప్రసాదం పంపిణీ చేయాలని, 30 గ్రాములకు తగ్గకుండా ప్రసాద వితరణ ఉండాలని సూచించారు.



# గెలుపు బాటలో ఇంగ్లండ్

## మ్యాచ్‌కు వర్షం అంతరాయం

## ఇంగ్లండ్ లక్ష్యం 374, ప్రస్తుతం 339-6

## బ్రూక్, రూట్ సూపర్ సెంచరీలు




భారత్, ఇంగ్లండ్ మధ్య అండర్సన్-టెండూల్కర్ టెస్టు సిరీస్ రసవత్తరంగా సాగుతున్నది. రెండు అత్యుత్తమ జట్ల మధ్య పోరు అభిమానులను రంజింపజేస్తున్నది. గెలుపు కోసం కడదాకా కొట్లాడుతున్న వైనం టెస్టుల్లో మజాను అందిస్తున్నది. భారత్ నిర్దేశించిన 374 పరుగుల లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ గెలుపు బాటలో వెళుతున్నది. అంచనాలకు అనుగుణంగా బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న ఓవల్ పిచ్‌లో రికార్డు ఛేదన దిశగా ఇంగ్లండ్ అడుగులు వేస్తున్నది. 106 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న జట్టును హ్యారీ బ్రూక్, జో రూట్ ఒడ్డున పడేశారు. టీమ్‌ఇండియా బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ బాజ్‌బాల్ స్ఫూర్తిగా బ్రూక్ పరిమిత ఓవర్ల ఫార్మాట్ తరహాలో ఆడితే ప్రియమైన ప్రత్యర్థిపై రూట్ మరో సెంచరీతో కదంతొక్కాడు. ఫలితంగా గెలుపు సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. లక్ష్యం వైపు సాఫీగా సాగుతున్న వేళ ప్రసిద్ధ్ కృష్ణ..వరుసగా బెతెల్, రూట్‌ను ఔట్ చేసి భారత శిబిరంలో మిణుకు మిణుకు అంటున్న గెలుపు ఆశలు చిగురింపజేశాడు. విజయానికి 35 పరుగుల దూరంలో ఇంగ్లండ్ ఉంటే మరో నాలుగు వికెట్ల దూరంలో టీమ్‌ఇండియా ఉన్నది. మొత్తంగా సిరీస్‌లో ఐదు టెస్టుల్లో ఫలితం మరోమారు ఆఖరి రోజే తేలబోతున్నది.

ఓవల్: భారత్, ఇంగ్లండ్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో ఆఖరి ఫలితానికి ఆటంకం ఏర్పడింది. ఇరు జట్ల హోరాహోరీగా తలపడుతున్న మ్యాచ్‌లో గెలుపు దోబూచులాడుతున్నది. టీమ్‌ఇండియా నిర్దేశించిన 374 పరుగుల లక్ష్యఛేదన కోసం నాలుగో రోజు ఆదివారం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన ఇంగ్లండ్ వర్షం అంతరాయం కల్గించే సమయానికి 339-6 స్కోరుతో నిలిచింది. జేమీ స్మిత్(2), జెమీ ఓవర్టన్(0) క్రీజులో ఉన్నారు. హ్యారీ బ్రూక్(98 బంతుల్లో 111, 14ఫోర్లు, 2సిక్స్‌లు) ధనాధన్ సెంచరీకి తోడు జో రూట్(152 బంతుల్లో 105, 12ఫోర్లు) సమయోచిత సెంచరీతో ఇంగ్లండ్ రికార్డు ఛేదన దిశగా వెళుతున్నది. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఆరంభంలోనే..డకెట్(54), కెప్టెన్ పోప్(27)ను ఔట్ చేసి మెరుగైన శుభారంభం అందజేశారు. కానీ బ్రూక్ రంగప్రవేశం తర్వాత సీన్ పూర్తిగా మారిపోయింది. టీమ్‌ఇండియా బౌలర్లను ఏమాత్రం లెక్కచేయకుండా బ్రూక్ దూకుడు మంత్రం పటిస్తే..రూట్ మరోమారు తన విలువ చాటుకున్నారు. వీరిద్దరు కలిసి నాలుగో వికెట్‌కు 195 పరుగుల విలువైన భాగస్వామ్యంతో మ్యాచ్‌ను తమ వైపునకు తిప్పుకున్నారు. ప్రసిద్ధ్ (3-109), సిరాజ్(2-95) రాణించారు.

**బ్రూక్, రూట్ బాదుడు:**

భారీ లక్ష్యఛేదన కోసం నాలుగో రోజు బరిలోకి దిగిన ఇంగ్లండ్‌ను ప్రసిద్ధ్, సిరాజ్ ఆదిలోనే దెబ్బతీశారు. ఓవర్‌నైట్ బ్యాటర్ డకెట్‌ను ప్రసిద్ధ్ పెవిలియన్ పంపితే..మరోమారు సిరాజ్ వాబుల్‌సీమ్‌కు పోప్ బలయ్యాడు. పరిస్థితులను తనకు అనుకూలంగా మలుచుకుంటూ ఈ ఇద్దరు భారత పేసర్లు ఇంగ్లండ్ బ్యాటర్లకు పరీక్ష పెట్టారు. అర్ధసెంచరీతో ప్రమాదకరంగా మారుతున్న డకెట్‌ను..స్వింగ్ డెలివరీతో ప్రసిద్ధ్ బోల్తా కొట్టించాడు. వికెట్లకు దూరంగా వెళుతున్న బంతిని డ్రైవ్ ఆడే క్రమంలో స్లిప్‌లో రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి డకెట్ రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. స్టోక్స్ స్థానంలో తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న పోప్‌ను సిరాజ్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. సిరాజ్ ట్రేడ్‌మార్క్ డెలివరీ వాబుల్ సీమ్‌ను అంచనా వేయలేకపోయిన పోప్ వికెట్ల మందు అడ్డంగా దొరికిపోయాడు. దీంతో ఇంగ్లండ్ 106 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ దశలో బ్రూక్, రూట్ ఇన్నింగ్స్ గతినే మార్చేశారు. వచ్చి రావడంతోనే బ్రూక్..భారత బౌలర్లను లక్ష్యంగా చేసుకుంటే రూట్ మాత్రం తన శైలికి తగ్గట్లు ఒక్కో పరుగు సాధించుకుంటూ పోయాడు. ఈ క్రమంలో 19 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ప్రసిద్ధ్ బౌలింగ్‌లో బౌండరీ లైన్ వద్ద సిరాజ్ చేసిన తప్పు బ్రూక్‌కు లైఫ్ ఇచ్చింది. క్యాచ్ అందుకున్న సిరాజ్ అనుకోకుండా బౌండరీని తాకడంతో బ్రూక్ బతికిపోయాడు. అక్కణ్నుంచి టీమ్‌ఇండియా బౌలర్లకు ఏమాత్రం అవకాశమివ్వని బ్రూక్ 91 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. మరో ఎండ్‌లో రూట్ కూడా జత కలువడంతో ఇంగ్లండ్‌కు పరుగుల రాక సులువైంది. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని ఆకాశ్‌దీప్ విడగొట్టాడు. సిరాజ్ క్యాచ్‌తో బ్రూక్ నాలుగో వికెట్‌గా వెనుదిరుగగా, టీ విరామ సమయానికి ఇంగ్లండ్ 317-4స్కోరుతో నిలిచింది. బ్రేక్ తర్వాత రూట్ 137 బంతుల్లో సెంచరీ చేశాడు. అయితే ప్రసిద్ధ్ వరుస ఓవర్లలో బెతెల్(5)తో పాటు రూట్‌ను ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. వర్షం అంతరాయానికి తోడు వెలుతురు సరిగా లేని కారణంగా నాలుగో రోజు ఆటను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్ తొలి ఇన్నింగ్స్: 224 ఆలౌట్, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 247 ఆలౌట్,

భారత్ రెండో ఇన్నింగ్స్: 396 ఆలౌట్,

ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: 339-6(బ్రూక్ 111, రూట్ 105, ప్రసిద్ధ్ 3-109, సిరాజ్ 2-95).




# మార్చండ్‌కు స్వర్ణం..

## వరల్డ్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్

సింగపూర్ : ప్రతిష్టాత్మక ప్రపంచ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో ఫ్రాన్స్ స్టార్ స్విమ్మర్ లియోన్ మార్చండ్ మరోసారి పసిడి పతకంతో మెరిశాడు. ఆదివారం జరిగిన పురుషుల 400మీటర్ల వ్యక్తిగత మెడ్లె రేసును మార్చండ్ 4నిమిషాల 04.73సెకన్ల టైమింగ్‌తో స్వర్ణాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ టోర్నీలో మార్చండ్‌కు ఇది రెండో స్వర్ణం. అంతకుముందు 200మీటర్ల మెడ్లెలోనూ పసిడి సొంతం చేసుకున్నాడు. ఇదే పోటీలో తోమోయుకి మాట్సుషితా(జపాన్), ఇలియా బోరోడిన్(రష్యా) వరుసగా రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు.

ఇదే రేసులో భారత స్విమ్మర్ షోన్ గంగూలీ కనీసం హీట్స్ దాటలేకపోయాడు. జాతీయ రికార్డుతో టోర్నీకి అర్హత సాధించిన గంగూలీ 4 నిమిషాల 30.30 సెకన్ల టైమింగ్‌తో 28వ స్థానంలో నిలిచి నిరాశపరిచాడు. గత జూన్‌లో జరిగిన జాతీయ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచే క్రమంలో నెలకొల్పిన టైమింగ్ (4:26:64సె) కంటే ఈ ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. ఇదిలా ఉంటే ఈ టోర్నీలో పోటీపడ్డ భారత స్విమ్మర్లంతా కనీసం హీట్స్ దాటి ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయారు.



# హోల్డర్ ఆల్‌రౌండ్ షో...

## ఆఖరి బంతికి పాక్‌పై విండీస్ విజయం




లాడర్‌హిల్(యూఎస్‌ఏ) : వెస్టిండీస్ ఎట్టకేలకు గెలుపు బాట పట్టింది. ఆస్ట్రేలియాతో టెస్టు, టీ20 సిరీస్‌ల్లో వైట్‌వాష్ ఎదుర్కొన్న విండీస్..పాకిస్థాన్‌పై సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. ఆదివారం తెల్లవారుజామున(భారత కాలమానం ప్రకారం) జరిగిన రెండో టీ20లో 2 వికెట్ల తేడాతో పాక్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్ కాస్తా ప్రస్తుతం 1-1తో సమమైంది. పాక్ నిర్దేశించిన 134 పరుగుల లక్ష్యఛేదనలో విండీస్ 8 వికెట్లు కోల్పోయి 135 పరుగులు చేసింది. ఓపెనర్లు అలిక్ అతానజె(2), జెవెల్ అంద్రూ(12) ఘోరంగా విఫలమవగా, కెప్టెన్ షాయ్‌హోప్(21), రోస్టన్ చేజ్(16), మోతీ(28) జట్టును పోటీలో నిలిపారు. చివర్లో రొమారియో షెఫర్డ్(15)తో కలిసి జాసన్ హోల్డర్(16 నాటౌట్) జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. చివరి బంతికి ఫోర్ కొట్టిన హోల్డర్ జట్టుకు ఉత్కంఠ విజయాన్ని అందించాడు. నవాజ్, సయిమ్ ఆయూబ్ రెండేసి వికెట్లు తీశారు. అంతకుముందు హోల్డర్(4-19) ధాటికి పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 133-9 స్కోరు చేసింది. హసన్ నవాజ్(40), ఫకర్ జమాన్(20) రాణించారు. హోల్డర్ బౌలింగ్ ధాటికి పాక్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును గెలిపించిన హోల్డర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఇరు జట్ల మధ్య నిర్ణయాత్మక మూడో టీ20 సోమవారం జరుగనుంది.

# అంతిమ్‌కు బెర్తు

**న్యూఢిల్లీ :** ప్రతిష్టాత్మక ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌నకు భారత స్టార్ రెజ్లర్ అంతిమ్ పంగల్(53కి) అర్హత సాధించింది. వరల్డ్ రెజ్లింగ్ టోర్నీ కోసం అర్హత పోటీల్లో అంతిమ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తూ భారత జట్టులో చోటు దక్కించుకుంది. 20 ఏండ్ల వయసులోనే ఇప్పటికే ఆసియా గేమ్స్, ఏషియన్ చాంపియన్‌షిప్ లాంటి టోర్నీల్లో పతకాలు సాధించిన అంతిమ్ ట్రయల్స్‌లో..

పూజ(మధ్యప్రదేశ్), హినాబెన్(గుజరాత్)కు కనీసం ఒక్క పాయింట్ కూడా చేజార్చుకుండా ట్రయల్స్‌లో విజయం సాధించింది. మరోవైపు 65కిలోల విభాగంలో విపరీతమైన పోటీ ఉన్నప్పటికీ వైష్ణవి పాటిల్ బెర్తు దక్కించుకుంది. మరోవైపు మనీశ(62కి), జ్యోతి(72కి), ప్రియా మాలిక్(76కి), అంకుశ్(50కి), నిశు(55కి), తపస్య(57కి), నేహా(59కి), శ్రిస్తి(68కి) మెగాటోర్నీకి బెర్తు దక్కించుకున్నారు.

# కమల్ అదుర్స్




హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) బీ డివిజన్ లీగ్‌లో కమల్ స్వరూప్ బౌలింగ్‌లో అదరగొడుతున్నాడు. మాంచెస్టర్‌తో జరిగిన మ్యాచ్‌లో సలీమ్‌నగర్ తరఫున ప్రాతినిధ్యం వహించిన కమల్ ఐదు వికెట్లతో విజృంభించాడు. దీంతో మ్యాచ్‌లో సలీమ్‌నగర్ 7 వికెట్ల తేడాతో మాంచెస్టర్‌పై ఘన విజయం సాధించింది.

తన స్వింగ్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లకు చుక్కలు చూపించిన కమల్ ఈ సీజన్‌లో ఓవరాల్‌గా 14 వికెట్లతో ఆధిక్యంలో కొనసాగుతున్నాడు. బంతిని ఇరువైపులా స్వింగ్ చేస్తున్న కమల్ ఈ సీజన్‌లో సలీమ్‌నగర్ జట్టుకు కీలకంగా మారాడు. పదునైన స్వింగ్‌తో ఆదిలోనే ప్రత్యర్థి జట్లను దెబ్బతీయడంలో కమల్..ముందువరుసలో ఉన్నాడు.

# సెమీస్‌లో భావన, యాత్రి

బ్యాంకాక్ : ఏషియన్ బాక్సింగ్ అండర్-22 చాంపియన్‌షిప్‌లో భారత యువ బాక్సర్లు భావనశర్మ, యాత్రి పటేల్ సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లి కనీసం కాంస్య పతకాలు ఖాయం చేసుకున్నారు. ఆదివారం జరిగిన మహిళల 48కిలోల క్వార్టర్స్‌లో భావన..నోగ్ లిన్హ్ చీ నో(వియత్నాం)పై అలవోక విజయం సాధించింది. బౌట్‌లో ఆది నుంచే తనదైన జోరు ప్రదర్శించిన భావన మూడు రౌండ్లలో కీలక పాయింట్లు ఖాతాలో వేసుకుంది. మరోవైపు 57కిలోల క్వార్టర్స్‌లో యాత్రి పటేల్..కీర్తన ఉతయకుమార్(శ్రీలంక)పై గెలిచి ముందంజ వేసింది. పురుషుల, మహిళల విభాగాలుగా సాగుతున్న ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత్ నుంచి మొత్తం 40 బాక్సర్లు బరిలో ఉన్నారు. దేశవాళీ టోర్నీలో సత్తాచాటిన భారత యువ బాక్సర్లు ఆసియా టోర్నీలోనూ అదరగొడుతున్నారు.


# శివమ్, మౌసమ్ ముందంజ..

## ఆసియా బాక్సింగ్ టోర్నీ

బ్యాంకాక్ : ఆసియా అండర్-19 బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత యువ బాక్సర్లు శివమ్, మౌసమ్ సుహాగ్ ముందంజ వేశారు. ఆదివారం జరిగిన పురుషుల 55కిలోల విభాగంలో శివమ్..బెజిర్గెన్ అన్నయెవ్(తుర్కమెనిస్థాన్)పై ఏకపక్ష విజయం సాధించాడు. బౌట్‌లో ఆది నుంచే దూకుడు కనబరిచిన శివమ్ ప్రత్యర్థిపై పవర్‌ఫుల్ పంచ్‌లతో విరుచుకుపడ్డాడు. హుక్స్, జాబ్స్‌తో ముప్పేట దాడి చేస్తూ మూడు రౌండ్లలో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. మరోవైపు 65కిలోల కేటగిరీలో సుహాగ్ 3-2తో నూర్యాబైలులీ ముఖిత్(కజకిస్థాన్)ను చిత్తుగా ఓడించాడు. అయితే 60కిలోల విభాగంలో శుభమ్ 0-5తో టోర్టబెక్ అడిలెట్(కజికిస్థాన్) చేతిలో ఓటమిపాలయ్యాడు.




# ఆయనతో కచ్చితంగా సినిమా చేస్తా!



ఎలాంటి సినీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన విజయ్ దేవరకొండ ముందు సపోర్టింగ్ రోల్స్ చేస్తూ కెరీర్ ను స్టార్ చేసి ఆ తర్వాత హీరోగా ఎదిగిన విషయం తెలిసిందే. పెళ్లి చూపులు అనే చిన్న సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన విజయ్ దేవరకొండ ఆ తర్వాత అర్జున్ రెడ్డితో సూపర్ హిట్ ను అందుకోవడంతో పాటూ మంచి గుర్తింపు కూడా తెచ్చుకున్నారు. అయితే గత కొంతకాలంగా విజయ్ దేవరకొండకు ఏ సినిమా చేసినా పెద్దగా కలిసి రావడం లేదు. కొన్ని సినిమాలుగా వరుస ఫ్లాపుల్లో ఉన్న విజయ్, రీసెంట్ గా కింగ్‌డమ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. గత సినిమాలతో పోలిస్తే విజయ్ కు కింగ్‌డమ్ కొంచెం పర్వాలేదు అనిపిస్తుంది మిక్స్డ్ టాక్ తో నడుస్తున్న ఈ మూవీ బాక్స్ ఆఫీస్ దగ్గర ఎలా ఉండబోతుంది అనేది సోమవారం తరువాత తెలుస్తుంది . ఈ సినిమా ప్రమోషన్స్ లో విజయ్ తన తర్వాతి సినిమాల గురించి మాట్లాడారు. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో రాయలసీమ నేపథ్యంలో తానో సినిమా చేస్తున్నానని, ఆ సినిమా కోసం రాయలసీమ యాస నేర్చుకుంటున్నానని చెప్పిన విజయ్, రవికిరణ్ కోలా తో మరో సినిమా చేస్తున్నానని, ఆ సినిమా ఆంధ్రా నేపథ్యంలో ఉంటుందని తెలిపారు. దాంతో పాటూ సుకుమార్ తో సినిమా పై కూడా విజయ్ దేవరకొండ మాట్లాడారు. అర్జున్ రెడ్డి సినిమా నుంచే తాను, సుకుమార్ కలిసి ఓ సినిమా చేయాలనుకున్నామని తెలిపారు విజయ్. సుకుమార్ గారికి తన వర్క్ అంటే ఇష్టమని చెప్పిన విజయ్, ఫ్యూచర్ లో ఆయనతో కలిసి కచ్చితంగా వర్క్ చేస్తానని, ప్రస్తుతం తన దృష్టంతా ఆల్రెడీ కమిట్ అయిన సినిమాలపైనే ఉందని, తానేం చేసినా ఆడియన్స్ కు మంచి సినిమాను అందించడమే తన మెయిన్ టార్గెట్ అని చెప్పారు విజయ్ దేవరకొండ.

# 'ఓజి' ఊచకోత.. ఆల్ టైం రికార్డుతో మొత్తం షేక్!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి ఒక్క సరైన సినిమా పడితే ఎలా ఉంటుందో ఇప్పుడు తన అవైటెడ్ చిత్రం "ఓజి" చూపిస్తుంది. ఎప్పుడు నుంచో భారీ హైప్ ని సెట్ చేసుకున్న ఈ సినిమా ఎట్టకేలకి రిలీజ్ కి దగ్గరకి వస్తుండగా ఈ గ్యాప్ లో మేకర్స్ ఫస్ట్ సాంగ్ ని విడుదల చేశారు. మరి ఈ సాంగ్ భారీ రెస్పాన్స్ ని టాలీవుడ్ లో కొల్లగొట్టింది. ఒక్క మాటలో ఊచకోత రెస్పాన్స్ తో దుమ్ము లేపింది.మన టాలీవుడ్ లోనే ఆల్ టైం హైయెస్ట్ లైక్స్ అందుకున్న సాంగ్ గా ఇప్పుడు బిగ్గెస్ట్ రికార్డు సెట్ చేసింది. ఇది కూడా 24 గంటలు పూర్తి కాకుండానే.. ఈ లెక్కన సినిమా కోసం ఫ్యాన్స్ ఎంత పిచ్చిగా వెయిట్ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా ఈ ఫస్ట్ సింగిల్ ఇప్పుడు మొత్తం సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. ఇక ఈ చిత్రానికి డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తుండగా ఈ సెప్టెంబర్ 25న గ్రాండ్ గా రిలీజ్ కి రాబోతుంది.



# బాలీవుడ్ లో మృణాల్.. ప్లాన్ మార్చాల్సిందే!?

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. నార్త్, సౌత్ లేకుండా వరుస సినిమాలతో బిజీగా ఉన్న అమ్మడు.. టాలీవుడ్ లో సీతారామంతో ఎలాంటి క్రేజ్ సంపాదించుకున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సీతామహాలక్ష్మిగా అందరి మనసులను గెలుచుకున్న మృణాల్.. తెలుగులో డెబ్యూ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న మూవీతో మరో హిట్ మృణాల్ ఠాకూర్ ఖాతాలో పడింది. ఆ వెంటనే ఫ్యామిలీ స్టార్ తో హ్యాట్రిక్ కొడతుందని అంతా అనుకోగా.. అది జరగలేదు. కానీ క్రేజ్ మాత్రం తగ్గలేదు. ఇప్పుడు డెకాయిట్ లో నటిస్తోంది. యంగ్ హీరో అడివి శేష్ లీడ్ రోల్ లో నటిస్తున్న ఆ మూవీలో జూలియట్ గా సందడి చేయనుంది మృణాల్ ఠాకూర్. అదే సమయంలో బాలీవుడ్ లో వరుస ఆఫర్స్ అందుకుంటున్న బ్యూటీ.. ఇప్పుడు మూడు సినిమాల్లో నటిస్తుండడం విశేషం. బీ టౌన్ లో సరైన హిట్ కొట్టి చాలా కాలం అయినా.. ఆఫర్లు మాత్రం తెగ వస్తున్నాయి. సూపర్ 30, బాట్లా హౌస్ తర్వాత బ్లాక్ బస్టర్ ను ఇప్పటి వరకు సొంతం చేసుకోలేదు మృణాల్. కానీ ఆఫర్స్ మాత్రం అస్సలు తగ్గడం లేదు. ప్రస్తుతం హై జవానీ తో ఇష్క్ హెూనా హై, తుమ్ హెూ తో, పూజా మేరీ జాన్ సినిమాల్లో నటిస్తోంది అమ్మడు. రీసెంట్ గా సన్ ఆఫ్ సర్దార్ 2తో ప్రేక్షకుల ముందుకు మృణాల్ రాగా.. ఆ సినిమాలో అజయ్ దేవగన్ లీడ్ రోల్ లో నటించారు. విజయ్ కుమార్ అరోరా దర్శకత్వం వహించిన ఆ మూవీ.. ఇటీవల వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా రిలీజ్ అయింది. అయితే సినిమాతో హిట్ అందుకుంటారని ఎక్స్పెక్ట్ చేయగా.. బాక్సాఫీస్ వద్ద సన్ ఆఫ్ సర్దార్ 2 విఫలమైంది. దీంతో ఆమెకు మరోసారి నిరాశ ఎదురైంది. అదే సమయంలో నెక్స్ట్ హై జవానీ తో ఇష్క్ హెూనా హైతో హిట్ అందుకోవాలని చూస్తోంది మృణాల్. బాలీవుడ్ లో ఇప్పటికే మంచి క్రేజ్ సంపాదించుకున్న డేవిడ్ ధావన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆ విషయంపై ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఎందుకంటే డేవిడ్ ధావన్ ఇప్పటికే మంచి హిట్స్ అందుకున్నప్పటికీ.. ఇప్పటి జనరేషన్ కు ఆయన మేకింగ్ నచ్చదేమోనని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఆయన రీసెంట్ గా తీసిన సినిమాల విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. మృణాల్ నిర్ణయం కరెక్ట్ కాదని అంటున్నారు. ఇప్పటికే వరుస ఫ్లాపులు ఉండగా.. ఇప్పుడు ఆ సినిమా ఏమవుతుందోనని డిస్కస్ చేసుకుంటున్నారు. ఆమె ఇమేజ్ దెబ్బతినే అవకాశం ఉందని అంటున్నారు. సెలక్షన్ విషయంలో ప్లాన్ మారాల్సిందేనని సూచిస్తున్నారు. అప్పుడే బాలీవుడ్ లో మంచి పొజిషన్ కు ఎదిగే అవకాశం వస్తుందని చెబుతున్నారు. మరి మృణాల్ ఏం చేస్తుందో వేచి చూడాలి.





# తమన్నా పెళ్లి.. అతడు ఎవరో తెలుసా?

ఒక రోజు క్రికెటర్ తో .. మరో రోజు సహనటుడితో.. ఇంకోరోజు డాక్టర్- బిజినెస్‌మేన్‌తో... ఇకపైనా ఎవరితో ముడిపెడతారో తెలీదు! మొత్తానికి తమన్నా ఎవరో ఒకరిని పెళ్లాడేయబోతోందనే పుకార్లు ఇప్పటికీ ఆగడం లేదు. తమన్నా భాటియా- విజయ్ వర్మ ప్రేమాయణం, జంట షికార్ల గురించి చాలా కాలం పాటు ప్రచారం సాగింది. కానీ ఈ జంట బ్రేకప్ అవ్వడం అభిమానులకు షాకిచ్చింది. ఇది ఊహించనిది. కానీ కాలంతో పాటే గతించిపోయే శాశ్వత నిజం. అయితే తమన్నాను ఇప్పటికీ మీడియాలు వదిలి పెట్టడం లేదు. మిల్కీ వైట్ బ్యూటీకి ఇంట్లోవాళ్లు పెళ్లి సంబంధాలు వెతుకుతున్నారంటూ నెటిజనుల్లో నిరంతరం ప్రచారం సాగుతూనే ఉంది. కథానాయికల విషయంలో ఇలాంటి ప్రచారం సహజమే అనుకున్నా, నిప్పు లేదా పొగ ఈ రెండిటిలో ఏ ఒక్కటీ లేకపోయినా ఇలాంటివి ఎలా పుట్టిస్తున్నారో ఎవరికీ అర్థం కాని గందరగోళాన్ని సృష్టిస్తోంది. ఒకానొక సందర్భంలో తమన్నా మాట్లాడుతూ.. తనపై సాగుతున్న తప్పుడు ప్రచారాన్ని తట్టుకోలేకపోయానని అన్నారు. ఒకసారి పాకిస్తాన్ క్రికెటర్ అబ్దుల్ రజాక్ తో ముడిపెట్టారని కూడా ఆవేదన చెందారు. అబ్దుల్ రజాక్ నేను ఓ ఆభరణాల దుకాణం ఓపెనింగులో కలిసాం. ఆ షాప్ పేరేమిటో తెలీదు కానీ, అతడిని నేను కలిసాను అని నెటిజనులు రాసారు. రజాక్ ని పెళ్లాడుతున్నానని కూడా ప్రచారం చేసారు. ఓ పాడ్ కాస్ట్ లో ఈ విచిత్రమైన ప్రచారం గురించి ప్రస్థావిస్తూ తమన్నా కొంత ఇబ్బందికరంగా ఫీలైంది. సహ నటుడు, డాక్టర్ లేదా క్రికెటర్ తో నన్ను ఎవరో ఒకరితో ముడి వేస్తారు. నేను నా భర్త షాపింగ్ లో ఉన్నామనే భావన తెచ్చేస్తారు. ప్రేమలో ఉండటం అనే ఆలోచన నాకు చాలా ఇష్టమే అయినా కానీ, నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే నేను నిరాధారమైన వార్తలను అంగీకరించను. నేను ప్రస్తుతం ఒంటరిగా సంతోషంగా ఉన్నాను. నా తల్లిదండ్రులు వరుడి కోసం వెతుకులాటలో లేరు..! అని కూడా తమన్నా తనపై తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. నేను ప్రస్తుతం ఒంటరిగా ఉన్నాను.. ఒకవేళ ప్రేమలో పడ్డాను అంటే అది కేవలం సినిమాలతో మాత్రమే. నిరంతరం సినిమాల్లో నటించేందుకు వెతుకుతూనే ఉంటాను. అసలు ఈ ఊహాగానాలు ఎక్కడి నుంచి పుట్టుకొస్తాయో కానీ ఒక్కటీ నిజం కాదు. నేను నా మార్గంలో వెళుతున్నాను. ఒకవేళ గౌరవనీయమైన వివాహవ్యవస్థలోకి అడుగుపెడితే కచ్చితంగా అందరికీ చెబుతాను. నాపై తప్పుడు కథనాలు రాయడం అగౌరవం అని కూడా తమన్నా నాటి పాడ్ కాస్ట్ లో వ్యాఖ్యానించారు.



# తారక రాముడి ముందు రెండు సవాళ్లు

మెగా నందమూరి ఫ్యాన్స్ మధ్య ఎప్పుడూ వార్ జరుగుతూనే ఉంటుంది. అలాంటి ఈ రెండు కుటుంబాలకు సంబంధించిన అగ్ర హీరోలిద్దరూ కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేయడంతో ఇకపై ఎలాంటి ఫ్యాన్ వార్స్ ఉండవనుకున్నారంతా. కానీ ఆర్ఆర్ఆర్ తర్వాత ఈ రెండు గ్రూపుల మధ్య గొడవలు జరగడానికి ఎక్కువ టైమేమీ పట్టలేదు. ఆర్ఆర్ఆర్ వచ్చి ఇంత కాలమవుతున్నా ఇప్పటికీ ఆ గొడవలు సమసిపోలేదు. ఇప్పటికీ ఎన్టీఆర్ కు వ్యతిరేకంగా మెగా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తూనే ఉన్నారు. అది సరిపోదన్నట్టు ఇప్పుడు ఎన్టీఆర్ ఒకేసారి రెండు గ్రూపుల నుంచి కామెంట్స్ ను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి ఎన్టీఆర్ చేసిన వార్2 సినిమా రిలీజ్ కు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. ఆగస్ట్ 14న వార్2 రిలీజ్ కాబోతుంది. వార్2 రిలీజ్ టైమ్ నాటికి ఎన్టీఆర్ కు వ్యతిరేకంగా రెండు స్ట్రాంగ్ గ్రూపులు అతన్ని టార్గెట్ చేయడానికి రెడీ అవుతున్నాయి. అందులో ఒకరు తెలుగు ట్విట్టర్ యువత కాగా, మరొకరు బాలీవుడ్ పీఆర్ యంత్రాంగం. ఈ రెండు గ్రూపులు ఇప్పుడు ఎన్టీఆర్ ను టార్గెట్ ను చేయడంతో ఎన్టీఆర్ తో పాటూ అతని ఫ్యాన్స్ కూడా వారిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇక బాలీవుడ్ పీఆర్ విషయానికొస్తే వార్2లో హృతిక్ రోషన్ నటించడం వల్ల కొన్ని పీఆర్ ఏజెన్సీలు బాలీవుడ్ హీరోకు సరిపోయేంత కవరేజ్ వచ్చేలా ప్లాన్ చేసుకుంటారు. ఈ క్రమంలో ఇది కూడా ఎన్టీఆర్ కు ఛాలెంజ్ గా మారే అవకాశముంది. అసలే ఇది ఎన్టీఆర్ కు బాలీవుడ్ లో మొదటి సినిమా. కాబట్టి తనను తాను ఎక్కువగా ప్రమోట్ చేసుకోవాల్సిన అవసరం తారక్ కు ఉంది. మరి ఈ విషయాన్ని ఎన్టీఆర్, అతని ఫ్యాన్స్ ఎలా హ్యాండిల్ చేసి ముందుకెళ్తారో చూడాలి. ఏదేమైనా వార్2 ప్రమోషన్స్ కోసం ఎన్టీఆర్ తన గత సినిమాల కంటే మరికాస్త ఎక్కువ కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com